# సూర్య
చిత్తూరు | తిరుపతి

ఆదివారం | 18 ఫిబ్రవరి 2024 | పేజీలు 8




మంత్రి రోజాకు

## నగరి టికెట్ అనుమానమేనా?

**నాయకుల మధ్య సఖ్యత కరవు... సొంత ఇంట్లో రాజుకుంటున్న అసమ్మతి కుంపటి**

మంత్రి రోజా గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. ఒకప్పుడు తన అందచందాలతో తెలుగువారిని అలరించారు రోజా.. హీరోయిన్‌గా తెలుగు స్టార్ హీరోలందరి సరసన నటించి మెప్పించారు. ఒక్క తెలుగులో కాకుండా తమిళ సహా ఇతర భాషల్లోను అదరగొట్టారు. ఇక రాజకీయాల్లోను తన సత్తాను చాటుతున్నారు. తెలుగు దేశం పార్టీ తరుపున రాజకీయ అరంగేట్రం చేసిన రోజా.. ఆ తర్వాత వైసీపీలో జాయిన్ అయ్యారు. రెండు సార్లు టీడీపీ తరుపున ఓడిన ఈమె.. ఆ తర్వాత వైసీపీ తరుపున రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. మొదటి సారి ప్రతిపక్షంలో ఉన్న రోజా.. ఆ తర్వాత ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్న వైయస్ఆర్‌సీపీ అధికారంలోకి వచ్చింది. ప్రస్తుతం ఏపీ రాజకీయాల్లో క్రియా శీలకపాత్ర పోషిస్తున్నారు. అంతేకాదు ఆమె జగన్ ప్రభుత్వంలో మంత్రిగా చేస్తున్నారు. అలాంటి రోజాకు ఈ సారి ఎన్నికల్లో టికెట్ దొరకడం అనుమానమేనా ? అని పలువురు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)

2లో..

అసైన్మెంట్ పట్టాల కోసం

## అన్నదాతల ఎదురుచూపు

- అసైన్మెంట్ ప్రక్రియ ముందుకు సాగునా...
- రెండో జాబితా పట్టాల పంపిణీ ఎప్పుడు
- జెసి ఆదేశం కోసం నిరు పేద రైతుల నిరీక్షణ
- జిల్లా అసైన్మెంట్ కమిటిపైనే ఆశలు



చౌడేపల్లి, మేజర్‌న్యూస్

చెట్టుగుట్ట...రాయిరప్పా తొలగించారు. సాగుకు యోగ్యంగా మలుచుకున్నారు. భూమే ఆధారంగా బతుకుతున్నారు. పట్టాల కోసం దరఖాస్తు చేశారు. జాబితాలు సిద్ధమయ్యాయి. అసైన్మెంట్ కమిటీ ఆమోదమే తరువాయి... అధికారులు బదిలీ అయ్యారు... ప్రక్రియ ఆగిపోయింది.... అన్నదాతల్లో ఆందోళన నెలకొంది... పట్టాలు ఇస్తారా... ఉసూరుమనిపిస్తారా... ఎదురుచూపే మిగులుతోంది... అసైన్మెంట్ కమిటి పైనే అన్నదాతలు ఆశలు పెట్టుకున్నారు...

జిల్లా లోని పలమనేరు రెవెన్యూ డివిజన్లో అసైన్మెంట్ భూముల పట్టాల పంపిణీ ప్రక్రియ అర్థం తరంగా ఆగిపోయింది. ఇటీవల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ పంపిణీ కార్యక్రమం నిర్వహించింది. ఆ సందర్భంలో పలువురు రైతులకు సమాచారం తెలియక దరఖాస్తు చేసుకోలేదు. మండలాల వారీగా 50 నుంచి 20 మంది రైతులు మాత్రమే పట్టాలు పొందారు. ఈ విషయమై అర్హులైన పలువురు రైతులు జిల్లా జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు

మిగతా 2లో

కాడెద్దుల'

## బండ్లు కనుమరుగు!



గతంలో ప్రతి రైతు ఇంటి వద్ద కాడెద్దులు, ఎడ్ల బండి దర్శనిమిచ్చేవి. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడం లేదు. ట్రాక్టర్లు రాకతో కోడెద్దుల, బండ్లు కనుమరుగవుతున్నాయి. ప్రస్తుతం గ్రామానికి ఏ ఒక్కరో ఇద్దరో రైతుల వద్ద మాత్రమే ఎద్దులు కనిపిస్తున్నాయి. ఇక ఎడ్లు బండ్లు మచ్చుకైనా కానరావడం లేదు. మారుమూల గ్రామాల్లో ఉన్న ఒకటి రెండు బండ్లు నాటి జ్ఞాపకాలకు గుర్తులుగా దర్శనమిస్తున్నాయి. ఒకప్పుడు దుక్కి దున్నాలన్నా.. విత్తు వేయాలన్నా.. పండించిన పంట ఇంటికి చేరాలన్నా.. కాడెద్దులు ఎడ్లు బండి కావాల్సిందే. వ్యవసాయంలో వాటి పాత్ర చాలా కీలకంగా ఉండేది.. ఇప్పుడు యాంత్రికరణ నేపథ్యంలో ట్రాక్టర్లు ఇతర పరికరాలు అందుబాటులోకి వచ్చేసాయి. ఈ క్రమంలో ఎడ్ల బండి జడ ప్రశ్నార్థకంగా మారుతోంది. ఇక కాడెద్దులు అనేవి చూద్దా మన్న కానరాని పరిస్థితి ఏర్పడుతోంది. కొన్ని గ్రామాల్లో ఒకటి.. రెండు కనిపిస్తూ నాటి జ్ఞాపకాలను గుర్తు చేస్తున్నాయి. ఇక పశువుల్లో సైతం సీమజాతి ఆవులు రాజ్యమేలుతుండడంతో కోడెగిత్తలు కనుమరుగవు తున్నాయి. ఈ తరుణంలో జోడెద్దులను ఎవరైనా కొనుగోలు చేయాలన్న ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. గతంలో రైతుకు వెన్నుతునగా నిలిచిన ఎడ్లు..బండ్లు నేడు ఉనికిని కోల్పోతున్నాయి.

- పదేళ్లలో భారీగా తగ్గిన దేశవాళీ పశువులు
- వ్యవసాయ యాంత్రీకరణతో మూలనపడిన ఎడ్లు బండ్లు
- ఇప్పడిప్పటి ఎద్దులకు పెరుగుతున్న డిమాండ్
- జత కొనాలంటే రూ లక్ష వరకు ధర

వి.కోట
మేజర్ న్యూస్

### ఎన్నికల విధులు ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి



అధికారులకు దిశా నిర్దేశం చేసిన జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు

వివరాలు 8 లో

### హాకింగ్స్ విద్యార్థుల క్రాస్ కంట్రీ రేస్



4లో..

### మేమంతా జగనన్న సైన్యం



6లో..

### పుదిపట్లలో ఉద్రిక్తత..



2లో..

ఎన్నికల నిర్వహణలో

## సెక్టోరల్ అధికారులు బాధ్యతగా పనిచేయాలి

(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)

**జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీ షా**



ప్రతి ఎన్నికలు కొత్తగా జరుగుతున్నట్లుగా భావించి బాధ్యతగా, అప్రమత్తంగా హ్యాండ్ బుక్ లో ఎన్నికల కమిషన్ సూచించిన నిబంధనల మేరకు, ఎప్పటికప్పుడు వచ్చే మార్గదర్శకాల మేరకు రానున్న సార్వత్రిక ఎన్నికలు 2024 అప్రమత్తంగా నిర్వర్తించాలని సెక్టోరల్ అధికారు, పోలీస్ సెక్టోరల్ అధికా రులను ఉద్దేశించి కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.జి.లక్ష్మీషా పేర్కొ న్నారు. శుక్రవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు స్థానిక ఎస్వీ యూనివర్సిటీ లో ని శ్రీనివాస ఆడిటోరియం నందు సెక్టోరల్ అధికారులు, పోలీస్ సెక్టోరల్ అధికారులకు సంయుక్తంగా వారి విధులపై, బాధ్యతలపై కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధి కారి , ఎస్పీలతో కలిసి స్వయంగా శిక్షణ ఇచ్చి ఈవీ ఎం ల వాడకంపై అవ గాహన కల్పించారు.

మిగతా 2లో



మాట్లాడుతున్న కలెక్టర్... కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

## ఔషధ ఆవిష్కరణ కెమిస్ట్రీ కీలక పాత్ర

.విజ్ఞాన ఫార్మసీ కళాశాల గుంటూరు ప్రొఫెసర్ పి రవిశంకర్

వివరాలు 2 లో



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రొఫెసర్ పి.రవిశంకర్



## పుదిపట్లలో ఉద్రిక్తత...

### పోలీసులకు, సర్పంచ్ బడి సుధా యాదవ్ తీవ్ర వాగ్వాదం
### వైకాపా ఇష్టానుసారం వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోవాలా?
### వైఎస్సార్ పార్టీ జెండా కోసం అర్ధరాత్రి దిమ్మె కడుతారా?

చంద్రగిరి, మేజర్ న్యూస్..చంద్రగిరి నియోజకవర్గం చెవిరెడ్డి సామ్రాజ్యం కాదని, మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామన్న సంగతి మర్చిపోయి ఇష్టానుసారం వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునేది లేదని రాష్ట్ర ఒబిసి ఫోరం కన్వీనర్, పుదిపట్ల సర్పంచ్ బడి సుధాయాదవ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం తెల్లవారుజామున పుదిపట్లలో వైసీపీ పార్టీ జెండా కోసం ఆపార్టీ నేతలు అర్ధరాత్రిలో దిమ్మె నిర్మాణాం చేపట్టారు. సమాచారం అందుకున్న బడి సుధాయాదవ్ అనుమతి లేకుండా దిమ్మె ఎలా నిర్మిస్తారని మండిపడ్డారు. అర్ధరాత్రిలో దొంగలుగా, భూకబ్జాలు కోరులులా దిమ్మె నిర్మించటం ఏమిటని ప్రశ్నించారు. ప్రశాంతమైన పంచాయితీలో అల్లర్లు సృష్టించేందుకు వైసీపీ కుట్రలు చేస్తుందని ఆరోపించారు. దిమ్మె ను తొలగిస్తే నాన్ బెయిలబుల్ కేసులు పెట్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 15 సంవత్సరాల క్రితం తెలుగుదేశం పార్టీ జెండా స్థాపిస్తే దానికి అడ్డంగా వైసీపీ జెండా ఏర్పాటు చేయటం గొడవలు సృష్టించడానికి కాక మరెందుకని ప్రశ్నించారు. తక్షణం దిమ్మె ను తొలగించాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జ్యోతి రావు పూలే, స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాలను వైఎస్సార్ విగ్రహానికి ముందు నెలకొల్పుతామని అన్నారు. ఒక్క పుదిపట్లలో మాత్రమే కాకుండా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి పంచాయితీలో ప్రతిష్టానని హెచ్చరించారు. సమాచారం అందుకున్న తిరుపతి రూరల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బడి సుధాయాదవ్ ను అడ్డుకునే ప్రయత్నం చేశారు. అనుమతి ఇవ్వలేదని అయినా దిమ్మె కట్టారని దానిని తొలగించకుంటే మహానుభావులు విగ్రహాలు ప్రతిష్ఠాస్తానని స్పష్టం చేశారు. వైసీపీ నేతలతో చర్చించిన పోలీసులు పంచాయితీ అనుమతులు తీసుకుని దిమ్మె ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దీంతో వారంతట వారే దిమ్మె ను తొలగించారు. ప్రజాస్వామ్యంలో కుట్ర ప్రేరేపిత ని చర్యలు మంచి పద్దతి కాదని, మరోసారి పునరావృతం అయితే చూస్తూ ఊరుకోనని మరోసారి స్పష్టం చేశారు.

## మంత్రి రోజాకు నగరి టికెట్ అనుమానమేనా?

**(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)...**రాష్ట్రం లోని సెలబ్రిటీ నియోజకవర్గాల్లో ఒకటి ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని నగరి నియోజకవర్గం. టీడీపీ కంచుకోట లాంటి నియోజకవర్గంలో రెండు సార్లు రోజా గెలిచారు.మరి ఈ సారి గెలుస్తారా అంటే అసలు టిక్కెట్ ఇస్తారా అన్న చర్చ ఎక్కువ జరుగుతోంది. గత రెండు సార్లు ఆమె గెలవడానికి తమిళ ఓటర్లు కీలకం. ఇటీవల రజనీకాంత్ పై ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడి ఈ సారి వారినీ దూరం చేసుకున్నారు రోజా. ఇక సొంత నేతల సంగతి చెప్పాల్సిన పని లేదు.నియోజకవర్గంలో ఎవరితోనూ సఖ్యత ఉండని ఒకే ఒక్క నేత రోజా..మంత్రి కావాలంటే ముందుగా ఎమ్మెల్యే కావాలి. ఎమ్మెల్యే అవ్వాలంటే నియోజకవర్గంలో పార్టీ నేతలందరితో సఖ్యతగా ఉండాలి. కానీ రోజా స్టైల్ వేరు. నగరి నియోజకవర్గంలో ఒక్క మండలం నేతతో కూడా ఆమె సఖ్యతగా ఉండరు. నగరి నియోజకవర్గంలో ఐదు మండలాలు ఉన్నాయి. ఐదు మండలాలకు చెందిన ముఖ్య నేతలు ఆమెకు వ్యతిరేకమే. ఈ ఐదుమండలాల నేతల్లో ఇద్దరు రాష్ట్ర స్థాయి పదవులు ఉన్న వారున్నారు. మిగిలిన వారు వారి వారి స్థాయిల్లో మండలాల్లో పట్టు ఉన్న వారు ఉన్నారు. నగరి మున్సిపల్ చైర్మన్‌తోనూ గొడవలే. జడ్పీటీసీలు లాంటి కీలక పదవుల్లో ఉన్న వారితోనూ ఇబ్బందులే.

**రోజాకు వ్యతిరేకంగా పెద్దిరెడ్డి రాజకీయం...**ఎమ్మెల్యేపై ఇంత తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్న నేతలు ఉన్నారంటే వారికి బలమైన సపోర్టు ఉన్నట్లే లెక్క. రోజా వ్యతిరేక వరానికి పెద్దిరెడ్డి సపోర్టు ఉంది. నగరిలో రోజాకు చెక్ పెట్టేందుకు మంత్రి పెద్దిరెడ్డి సీరియస్‌గా ప్రయత్నిస్తున్నారని కొంత కాలంగా అభిప్రాయం ఉంది. రోజాకు వ్యతిరేకంగా గళం విప్పుతున్న వారికి పెద్దిరెడ్డి సపోర్ట్ ఉంది. ఉమ్మడి చిత్తూరు జిల్లా మొత్తం తన గుప్పిట్లో ఉండాలని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుకుంచారు. కానీ రోజా ఆయనకు వ్యతిరేక వర్గంగా మారిపోయారు.

**ఈ సారి తమిళులూ వ్యతిరేకమే !...**గత రెండు సార్లు అందరూ కృషి చేసినా స్వల్ప తేడాతోనే రెండు సార్లు విజయం సాధించారు. నగరిలో తమిళ ఓటర్లు ఎక్కువగా ఉంటారు. రోజా భర్త సెల్వమణి తమిళుడు. ఈ తమిళ నేపధ్యం ఉపయోగపడింది. ఇటీవల రజనీకాంత్ పై ఆమె చేసిన వ్యాఖ్యలతో ఆ వర్గంలోనూ వ్యతిరేకత పెంచుకున్నారు. గతంలోనే ఐదు మండలాల నేతలు సమావేశం పెట్టి.. ఇక మరోసారి రోజాకు చాన్సిస్తే గెలిపించే చాన్సే లేదని తీర్మానించుకున్నారు. రోజాకు టిక్కెట్ నిరాకరించే ఉద్దేశంతోనే ఇలా వారిని ఎగదోస్తున్నారని రోజా వర్గీయుల్లో అనుమానాలు కూడా ఉన్నాయి.

**రోజా చేసే రచ్చ భయంతోనే టిక్కెట్ ఇచ్చే చాన్స్...**రోజా.. జగన్ మోహన్ రెడ్డిపై నమ్మకంతో .. టీడీపీ వాళ్లను ఇష్టారీతిన తిట్టింది. పవన్ నూ వదల్లేదు. ఆమెకు వైసీపీ తప్ప మరో రాజకీయ వేదిక లేదు. ఉండదు కూడా. అలా అన్ని ఆప్షన్లను వదులుకుని ఉంటే.. ఇప్పుడు టిక్కెట్ నిరాకరిస్తారా అని ఆమె రెచ్చిపోతే జగన్ రెడ్డి, సజ్జల రెడ్డి తట్టుకోలేరన్నది ఎక్కువ మంది భావన. అయితే చివరికి వేరే వారికి టిక్కెట్ ఇచ్చినా ఆశ్చర్యం లేదన్న వాదన వినిపిస్తోంది.

## రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ అవార్డుకు వెదురుకుప్పం విద్యార్థి ఎంపిక



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ అవార్డుకు వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని గాయత్రి ఎన్నికైనట్లు పాఠ శాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివా సులు శనివారం తెలిపారు. గత మ నాడు రోజులుగా పి ఈఎస్ పబ్లిక్ పాఠశాల చిత్తూరులో జరిగిన ఇన్స్పైర్ ప్రదర్శనలో వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న కే గాయత్రి ప్రతిభను కనబరచడంతో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. జిల్లాస్థాయిలో 365 ప్రాజెక్టులు పాల్గొనగా 36 ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపికైనాయని, అందులో వెదురుకుప్పం పాఠశాల ఎంపిక కావడం సంతోషదాయకమన్నారు. సైన్స్ అనేది నిత్యజీవితంలో ఒక భాగమని విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే మంచి ప్రాజెక్టులను తయారు చేయాలని ఆయన కోరారు. విద్యార్థి గాయత్రి కి శిక్షణ ఇచ్చిన గైడ్ టీచర్ జోష్ణ, విద్యార్థిని గాయత్రిని పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## రాష్ట్ర స్థాయి సైన్స్ ఇన్స్పైర్ కు ఎంపికైన విష్ణు



**శాంతిపురం మేజర్ న్యూస్...** భారత ప్రభుత్వం సైన్స్ మరియు టెక్నాలజీ మంత్రిత్వ శాఖ మరియు నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ న్యూ ఢిల్లీ, పాఠశాల విద్యాశాఖ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించిన జిల్లా స్థాయి ఇన్స్పైర్ మనక్ సైన్స్ ప్రాజెక్ట్ కాం పిటీషన్లో సి బండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న ఎం విష్ణు ప్రద ర్శించిన ప్రా జెక్టు జిల్లా స్థాయిలో గెలిచి రాష్ట్రస్థాయి పో టీలకు ఎంపి కైంది.రాష్ట్రస్థాయి పోటీలకు అవడం ఎంతో గర్వంగా ఉందని విద్యార్థి తల్లిదండ్రులు మరియు పాఠ శాల ప్రధా నోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం తెలిపారు.

జిల్లా స్థాయిలో గెలుపొందిన ఎం విష్ణుకు ప్రశంసా పత్రము మరియు జ్ఞాపిక ను అందించారు. ఆ పంచాయతీ సం బంధించిన వైయస్సార్ పార్టీ నాయకులు మునేప్ప అభినందించారు

## ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారులు బాధ్యతగా పనిచేయాలి

**(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్) :**ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ మన భారత దేశంలో అత్యంత పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ ఉందనీ, పార్లమెంట్ మరియు అసెంబ్లీ నియోజక వర్గాలకు ఒకే సారి ఎన్నికలు జరగనున్నాయన్నారు, మన తిరుపతి జిల్లాలో మొదటి సారి సార్వత్రిక ఎన్నికలు 2024 జరుగుతున్నాయని, సెక్టోరల్ అధికారులు, పోలీస్ సెక్టోరల్ అధికారులు వారి పరిధిలోని 5 నుండి పది పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన కలిగి ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. సెక్టోరల్ అధికారులు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంతంగా సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలని తెలిపారు.పోలింగ్ కేంద్రాల పరిశీలన మొదలుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసి ఈవిఎంలను స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచే వరకు సెక్టోరల్ అధికారులు కీలక బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. నిర్లక్ష్యానికి తావులేకుండా నిర్దేశించిన విధులను సమర్ధవంతంగా నిర్వర్తించి ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఒక్కొక్క సెక్టోరల్ అధికారి తమకు అప్పగించిన పోలింగ్ కేంద్రాల పరిదిలో విధులను ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం తు.చ తప్పకుండా నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. సెక్టోరల్ అధికారులు ఎన్నికల కమిషన్ హ్యాండ్ బుక్ క్షుణ్ణంగా చదివి పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. నిర్దేశించిన విధుల మేరకు ఎప్పటికప్పుడు రిటర్నింగ్ అధికారికి, జిల్లా యంత్రాంగానికి తప్పనిసరిగా అప్డేట్ తెలియచేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును వినియోగించు కునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రీపోల్ కు తావు లేకుండా పక్కాగా పనితీరు ఉండాలని సూచించారు. స్వీప్ కార్యక్రమాలు విస్తృతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎస్పీ మలిక గార్గ్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు పరిరక్షణ, గతంలో ఎన్నికల నిబంధనల అతిక్రమన జరిగిన పోలింగ్ కేంద్రాలు, క్రిమినల్ యాక్టివిటీ ఉన్న ప్రాం తాల్లో నిఘా, బైండోవర్, ఒక వర్గానికి చెందిన ప్రజల ను ఓటు వేయనీకుండ ఆపే అవకాశం ఉన్న ప్రాం తాల్లో అవగాహన కల్పించి ప్రజల్లో భరోసా కల్పించి ప్రశాంత వాతావరణంలో, నిష్పాక్షికంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. లా అండ్ ఆర్డర్ పక్కాగా ఉండేలా చూడాలని తెలిపారు. జెసి శుభం బన్సల్ మరియు రిటర్నింగ్ అధికారి వెంకటగిరి, తిరుపతి ఈఆర్ఓ అదితి సింగ్ మాట్లాడుతూ సెక్టోరల్ అధికారులు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఎన్ని కలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు.

మొదటిపేజీతరువాయి....

### అసైన్మెంట్ పట్టాల కోసం
## అన్నదాతల ఎదురుచూపు

.భూ పంపిణీ ద్వారా పట్టాలు పంపిణీ చేయాలని మొరపెట్టుకున్నారు. దీంతో రెండో విడత అర్హులైన రైతుల జాబితా సిద్ధం చేయమని మండల తహాశీల్దార్లను ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులను అప్రమత్తం చేశారు.దీంతో అధికారులు అర్హుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించి జాబితాలు సిద్ధం చేశారు. జిల్లా అసైన్మెంట్స్ కమిటీ దృష్టికి జాబితాలు వెళ్లాల్సి ఉంది.ఇంతలో సాధారణ ఎన్నికల విధుల్లో భాగంగా తాహశిల్దారులను బదిలీ చేశారు. దీంతో భూ పంపిణీ ప్రక్రియ అర్ధం తరంగా ఆగిపోయింది. రెవెన్యూ డివిజన్ పరిధిలో సుమారు 1500 మంది రైతులు దరఖాస్తు భూముల పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. కొత్త తాహశిల్దార్లు బాధ్యతలు చేపట్టారు. అసైన్మెంట్ కమిటీ సభ్యుల వద్దకు సంతకాల కోసం జాబితాలో తీసుకుపోవాల్సి ఉంది. అయితే తమకేమీ పట్టనట్టు తాహశిల్దారులు ఉండిపోతున్నారు. దీంతో అన్నదాతల్లో ఆందోళన నెలకొంది.పట్టాలు వచ్చేస్తాయనుకున్న రైతులకు నిరాశే మిగిలింది. జాయింట్ కలెక్టర్ పేదలకు భూ పంపిణీ ద్వారా పట్టాలు ఇచ్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారు. పేదల అభివృద్ధే లక్ష్యంగా ఆ ప్రక్రియను ఎలాగైనా పూర్తి చేసి పేద రైతులకు లబ్ధి చేకూర్చాలని సంకల్పంతో ముందుకు పోతున్నారు. ప్రస్తుతం భూ పంపిణీ ప్రక్రియ స్తబ్దంగా ఉంది.ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఎన్నికలలోపు భూ పంపిణీ ద్వారా పేద రైతులకు పట్టాలు పంపిణీకి చర్యలు చేపట్టాలని రైతన్నలు కోరుతున్నారు.

## కాడెద్దుల' బండ్లు కనుమరుగు!

నాడు వ్యవసాయంలో కాడెద్దుల,ఎడ్ల బండి ముఖ్య భూమికను పోషించేవి. సాగులో రైతులకు అండగా నిలిచేవి.ఏటా వీరశనగ పంటకు దుక్కులు, దున్నేందుకు,విత్తనాలు వేసేందుకు,కాడెద్దులు ఉండాల్సిందే.అసలు ఎద్దులు,మడక,ఎడ్ల బండి,లేని రైతు కుటుంబాలు ఉండేవి కాదు. ఇప్పటికీ వీటికి డిమాండ్ ఉన్న మారిన వ్యవసాయ పరిస్థితులతో వీటి ఉనికి కరువైంది. ఇన్నాళ్లు కాడెద్దులతో వేరుశనగ విత్తనాలు వేసేవారు. ఇప్పుడు యంత్రాల రాకతో వీటితో పని లేకుండా పోయింది. ప్రస్తుతం సీమ జాతి పశువులతో పాల ఉత్పత్తి ద్వారా మంచి గిట్టుబాట ఉండడంతో దేశవాళీ జాతులకు తగ్గుతున్నాయి. ఒక వీకోట మండలంలోని ఐదేళ్ల క్రితం దేశవాళీ పశువులు ఒక లక్షల వరకు ఉండేవి. ప్రస్తుతం వాటి సంఖ్య 20 వేలకు పడిపోయింది. అందులో ఎద్దు అయితే పదుల సంఖ్య కి పరిమితమయ్యాయి. ఇక ఎడ్లబండ్లు దాదాపు 50 ఉన్నట్లు అంచనా. అందులోనూ 20 వరకు మూలన పడ్డాయి.

**ఎద్దులకు పెరుగుతున్న డిమాండ్...**కాడెద్దుల సంఖ్య తగ్గిపోవడంతో ప్రస్తుతం డిమాండ్ భారీగా పెరుగుతుంది. మేలు జాతి ఎద్దు జత కొనుగోలు చేయాలంటే 70 వేల నుండి లక్ష వరకు వెళ్లాల్సిందే. అవి కాకుండా వి.కోట బొడుమకులపల్లి వారపు సంతల్లో మాత్రమే కనిపిస్తున్నాయి. తమిళనాడులోని బొరుగురు,వేలూరు, ప్రాంతాల్లో జరిగే సంతల్లో బలిష్టమైన కాడెద్దులు విక్రయానికి వస్తున్నాయి. ముఖ్యంగా వేరుశనగ విత్తనాలు విత్తెందుకు ఎద్దుల మడకకు ఇప్పటికీ డిమాండ్ ఎక్కువగా ఉండడం విశేషం, మడకతో దున్నే దుక్కి ఉన్నట్లు యంత్రాల తోనో రాదని రైతులు చెప్పే మాట. ఏది ఏమైనా గతంలో పల్లెల్లో ఒక వెలుగు వెలిగిన కాడెద్దులు, ఎద్దు బండి కాడే, మడకలు నేడు కనమరగవుతుండడం పై పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కను మరొకకు కారణాలివే...** హెచ్ఎఫ్, జెర్సీ తదితర ఆవులు పెరగడంతో నాటు జాతులపై రైతులు ఆసక్తి చూపడం లేదు.ఇందుకు గతంలోని కరువు పరిస్థితులు కూడా ఒక కారణంగా చెప్పవచ్చు. సక్రమంగా వర్షాలు లేక పంటలు సాగు తగ్గడంతో రైతులకు ఎద్దుల అవసరం లేకుండా పోయింది. వేసవిలో వీటికి మేత సమస్య కూడా ఉత్పన్నం కావడంతో పోషణ భారంగా మారింది దీంతో పాడి ఆవుల సంఖ్య పెరిగే కొద్దీ కోడె గిత్తలు, ఎద్దు క్రమేణ తగ్గిపోయాయి.

## ఔషధ ఆవిష్కరణ కెమిస్ట్రీ కీలక పాత్ర

**రామచంద్రపురం..మేజర్ న్యూస్ :** ఔషధ ఆవిష్కరణ అభివృద్ధిలో కెమిస్ట్రీ కీలక పాత్ర పోషిస్తుందని, ఆధునిక ఆరోగ్య సంరక్షణ పురోగతికి దోహదపడుతుందని విజ్ఞాన ఫార్మసీ కళాశాల గుంటూరు ప్రొఫెసర్ పి రవిశంకర్ అన్నారు. శనివారం మండలంలోని వెంకట్రామాపురంలో గల సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ఆవరణలో ఫార్మసీ కెమిస్ట్రీ, అనాసిస్ విభాగం, గ్లోరీ ఫార్మా కెమిస్ట్రీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తిరుపతి సంయుక్తంగా జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ నిరంజన్ బాబు తో పాటు కలిసి ఆయన జ్యోతి వెలిగించి కార్యకమాన్ని ప్రారంభించారు.ఈక్రమంలోనే రసాయన శాస్త్ర ఔషధాలను గీయడానికి అధునాతన సాంకేతికలపై అవగాహన కల్పించారు . ఇందులో భాగంగానే ఈ పోస్టర్ కాంపిటేషన్ నిర్వహించి ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రశం సించారు.కళాశాల విభాగాధిపతులు వివిధ కళాశాల నుంచి హాజరైన విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

### వినాయక సాగర్‌లో
## రథసప్తమి వేడుకలు


కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**వినాయక సాగర్ వాకర్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వినాయక సాగర్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దశరథరామిరెడ్డి విచ్చేసి సూర్యదేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యోగ గురువు ద్వారా వాకర్స్ సభ్యులచే 108 సూర్య నమస్కారాలు సాధన చేయించారు. అలాగే సూర్య పూజ, సూర్య చికిత్స గురించి యోగ ప్రాముఖ్యత ను వాకర్స్, యోగ సభ్యులకు తెలియజేశారు. ఈ సందర్భంగా యోగ సభ్యులకు చిరు కానుకను అందజేసి అందరికీ ప్రసాదాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సెక్రటరీ బాలాజీ, యోగా మాస్టర్ వలేటి వెంకటేశ్వ, యోగ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

### అన్నదానం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటి నగరంలో వెలిసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెనుమూరు మండలం స్వామి రెడ్డిపల్లి గ్రామానికి చెందిన లక్ష్మమ్మ, భాస్కర్ లైన్మెన్ వారి తల్లి వారి పేరుపైన కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారి మాట్లాడుతూ ప్రతి శుక్రవారం, శనివారం భక్తులు ప్రజలు వారింట్లో జరిగే శుభకార్యాలు పుట్టిన రోజు, పెళ్లిరోజు ఇలాంటి కార్యక్రమాలకు ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తులకు ఏర్పాటు చేసే అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.


అన్నదానం చేస్తున్న దృశ్యం

### రాష్ట్ర ప్రజల భవిష్యత్తును కాపాడేందుకు
# టిడిపి జనసేన అధికారంలోకి రావాలి

**జగన్ రెడ్డి ఒక్క ఛాన్స్ మోసాలతో మోసపోయామంటున్న ప్రజలు**

**కుప్పం నియోజకవర్గం పరిశీలకులు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర..కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా**


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గాజుల ఖాదర్ బాషా

**కుప్పం, మేజర్‌న్యూస్:**జగన్ రెడ్డి పరిపాలనలో నష్టపోయిన రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజల భవిష్యత్తును కాపాడేందుకు పాటుపడే వారందరికీ పార్టీ గౌరవిస్తుంది...అని గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం టీడీపీ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు కోసం తెలుగుదేశం ,జనసేన పార్టీలు అధికారంలోకి రావాల్సిన అవసరం వుంది, అందుకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు.అన్న వదిలిన బాణం రాష్ట్రవ్యాప్తంగా అన్న దురాగతాలను అరాచకాలను బయటపెడుతుంటే జగన్ రెడ్డి ఉక్కిరి బిక్కిరి అవుతున్నారని తెలిపారు.ఈ ఐదేళ్ల వైసిపి పరిపాలనలో అన్ని సామాజిక వర్గ ప్రజలు మోసపోయారని చెప్పారు జగన్ రెడ్డి ఒక్క ఛాన్స్ మోసాలతో మోసపోయిన ప్రజానీకం మా తప్పు మేము తెలుసుకున్నామంటూ చెంపలు వేసుకుంటున్నామని ప్రతి ఒక్కరి నోటా వినిపిస్తున్న మాట అని చెప్పారు క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న రాష్ట్రానికి సమర్థవంతమైన నాయకుడు అధినాయకత్వం కోసం రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారని చెప్పారు.ఎన్నికల్లో గెలవడం కోసం అధికారులని ప్రలోభ పెడుతూ అక్రమాలకు పాల్పడుతున్న వైసిపి గుర్తింపును తక్షణమే రద్దు చేయాలన్నారు.ప్రజాస్వామ్యంపై ప్రజలకు నా నమ్మకాన్ని వమ్ము చేసేలా రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్న వైసీపీ నేతలు ఎన్నికల్లో పోటీ చేయకుండా ఎన్నికల సంఘం టర్మినేట్ చేయాలని అన్నారు. ఓటర్ల జాబితాలో అవకతవకలు ఇతర తప్పిదాలకు పాల్పడే చిన్న స్థాయి అధికారులతో పాటు పెద్ద పెద్ద తిమింగలాలపై కూడా ఈసీ కఠిన చర్యలు తీసుకోవాలని గాజుల ఖాదర్ భాష తెలిపారు. ఎన్నికల సంఘం కఠినంగా వ్యవహరిస్తే అధికారులు తప్పు చేయడానికి భయపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పట్టణ అధ్యక్షులు రాజ్ కుమార్,రూరల్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్,నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు జాకీర్, తెలుగు దేశం పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు మాజీ కోఆప్షన్స్ సభ్యులు సర్దార్ షాది ఖానా కమిటీ మాజీ చైర్మన్ అన్సర్ ప్రచార కార్యదర్శి ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.


మొక్కలను నాటుతున్న దృశ్యం

# కదంబ చెట్లు వితరణ

**దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**శ్రీకాళహస్తీశ్వర వాయులింగేశ్వర దివ్య క్షేత్రంలో నెలకొని ఉన్న వెయ్యి లింగాలకోన దగ్గర గిరిప్రదక్షిణ రోడ్డులో రెండు కిలోమీటర్ల మేరకు రోడ్డు ఇరువైపున 280 కదంబ చెట్లును శ్రీకాళహస్తి పట్టణ వాస్తవ్యులు కీర్తిశేషులు తీగల కోటేశ్వరరావు కుమారుడు తీగల హేమంత్ కుమార్ మిత్రబృందం కలసి 280 కదంబ చెట్లు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో దేవస్థానానికి అందజేశారు. ఈ సందర్భంగా ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ తల్లి జ్ఞాన ప్రసూనాంబిక దేవికి కదంబ పుష్పం అత్యంత ప్రీతికరమైనది అమ్మవారి కోసం తీగల హేమంత్ కుమార్ దేవస్థానానికి అందజే శారు. వీటిని గిరిప్రదక్షిణ మార్గంలో సు మారు రెండు కిలోమీటర్ల మేరకు రోడ్డుకి ఇరువైపులా కదంబ చెట్లను నాటడం జరి గింది. వాటిని నిర్వహణ బాధితులను దేవ స్థానం అధికారి శివ కుమార్ అప్పగించడం జరిగింది. నిరంతరం దేవస్థానం తరపున వీటిని పర్యవేక్షించి చెట్లకు నీళ్లు పోయుటకు నిర్వహించే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. శ్రీకాళహస్తి పట్టణ వాస్తవ్యులు కీర్తిశేషులు తీగల కోటేశ్వరావు కుమారుడు తీగల హేమంత్ కుమార్ అమెరికాలో నివసిస్తూ స్వామి అమ్మవార్ల దర్శనార్థం వచ్చినప్పుడు శ్రీకాళహస్తిలో వృక్షం సంపద పెంచాలని కోరగా వాళ్ళ మిత్రబృందం కలిసి ఏ ర్పాటు చేసినందుకు వారికి వారి కుటుంబ సభ్యులందరికీ తల్లి జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వర యొక్క చల్లని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు ఆర్ట్ కల్చర్ శివకుమార్, చైర్మన్ సీసీ సుదర్శన్ రెడ్డ, పట్టణ ప్రముఖులు తీగల భాను ప్రకాష్, పసల కుమారస్వామి, చిర్రి నాగేశ్వరరావు, వెంకటయ్య, బాలా గౌడ్, పాల్గొన్నారు.

### భక్తి భావం పెంచేందుకే
## గోవింద నామ సంకీర్తనలు


గోవింద నామ సంకీర్తనలు చేస్తున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**ఆధ్యాత్మిక తిరుపతి నగరంలో ప్రజలలో భక్తి భావం పెంచేందుకు గోవింద నామ సంకీర్తనలను చేపడుతున్న రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి అన్నారు. ప్రతి శనివారం రాయలసీమ రంగస్థలం కళాకారులచే గోవింద నామ సంకీర్తనలు ఆలపిస్తూన్న విషయం విధితమే. ఈ మేరకు శనివారం వేకువజామున స్నానమాచరించి గోవింద నామాలు ధరించి రాయలసీమ రంగస్థలం కళాకారులచే గోవింద నామ సంకీర్తనలతో గోవిందరాజు స్వామి ఆలయం మాడవీ ధులలో మంగళ వాయిద్యాలతో నగర ప్రజలలో ఆధ్యాత్మిక భావన కలిగేలా పర్యటించారు. ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన తిరుపతిలో శ్రీవారి సంకీర్తనలు చేయడం లేదా భజన చేయడం ఎంతో పుణ్యాన్ని ఇస్తుందన్నారు. తిరుపతి లాంటి పుణ్యక్షేత్రంలో పుట్టడం లేదా జీవించడం ఎన్నో జన్మల పుణ్యఫలం అని పేర్కొన్నారు. అనంతరం భక్తులుకు విక్రమ్ స్వామి ఆధ్వర్యంలో అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలం కళాకారులు ఎన్ రాజా, జేజిరెడ్డి, సుబ్రహ్మణ్యం కసావునూరు వాసు రెడ్డి, తిరుపాలాచారి, నరసింహారెడ్డి, శాంబోల హరినాథ్, చెంగారెడ్డి, వెంకటరామయ్య, ధనంజయ రెడ్డి, కృష్ణ మూర్తి రెడ్డి, ప్రభాకర్ నాయుడు, విజయసింహా రెడ్డి, కళాకారులు, భక్తులు పాల్గొన్నారు.

### దంతాలపై
## విద్యార్థులకు అవగాహన కార్యక్రమం


అవగాహన కల్పిస్తున్న డా భవ్య

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మండల పరిధిలోని కొత్త ఇండ్లు ప్రాథమిక పాఠశాలలో కేసి ఆసుపత్రి అధినేత డాక్టర్ మంజునాథ్ ఆధ్వర్యంలో దంతాల పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భవ్య మాట్లాడుతూ, విద్యార్థులు తప్పనిసరిగా రోజు బ్రష్ చేయాలని సూచించారు. దంతాలను ఆరోగ్యంగా ఉంచుకుంటే మనం ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. అనంతరం విద్యార్థులకు పేస్ట్ మరియు బ్రష్‌ను అందజేశారు.

### ఓటు హక్కును
## సద్వినియోగం చేసుకోండి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్**

కార్వేటి నగరము ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్–ఎస్ యూనిట్ శనివారము "ఓటు హక్కు మనందరి బాధ్యత" అనే అంశం మీద అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఓటు హక్కును సక్రముగా వినియోగించుకోండి అని ఈ కార్యక్రమమునకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విజయులు రెడ్డి తెలియజేశారు. ఓటు హక్కు గొప్ప ఆశయానికి నాంది అని కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ టీ హేమలత గారు తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి ఓటు వేసే ప్రక్రియ గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమమునకు అధ్యాపకులు హరిబాబు, కార్తీక్, గోపికృష్ణ, జోగి ప్రసాద్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మేము సిద్ధం ఓట్ ఫర్ ఓపిఎస్‌కు అనుమతి నిరాకరణ



నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**ఆంధ్రప్రదేశ్ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ విజయవాడ ధర్నా చౌక్‌లో తలపెట్టిన మేము సిద్ధం ఓట్ ఫర్ ఓపిఎస్ కార్యక్రమానికి పోలీసులు అనుమతి నిరాకరిస్తూ ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం దుర్మార్గమని అసోసియేషన్ అధ్యక్షులు బాజీ పఠాన్ ఆవేదన వ్యక్తం చేశారు. అసోసియేషన్ సభ్యులు హుస్సేన్ రవాలను బలవంతంగా పోలీసులు అరెస్టు చేసి సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చీర్ల కిరణ్ మాట్లాడుతూ సభ నిర్వహణకు మౌఖిక అనుమతి మంజూరు చేసి, వాటిని రద్దు చేయడం దుర్మార్గమన్నారు. ప్రజాసంకల్ప యాత్రలో 120 సభల్లో సిపీఎస్ రద్దు చేస్తానని మాట ఇచ్చి, మాట తప్పడం అన్యాయమన్నారు. పాత పెన్షన్ విధానంపై రాజకీయ పార్టీలు, వారి అభిప్రాయాలను నిస్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. "ఓట్ ఫర్ ఓపియస్" పేరుతో పాత పెన్షన్ పునరుద్ధరణ చేసే పార్టీలకే తమ ఓటు వేయనున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మం లో సంఘం అధ్యక్షుడు బాజీ పఠాన్, ప్రధాన కార్యదర్శి కరిమి రాజేశ్వరరావు, గౌరవ అద్యక్షుడు రామాంజనేయులు యాదవ్, ఆర్థిక కార్యదర్శి జహీర్ అబ్బాస్, అదనపు ప్రధాన కార్యదర్శి జనార్ధన్ రెడ్డి జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, వివిధ జిల్లాల సిపిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరూ వివి పాట్‌లపై
## అవగాహన కలిగి ఉండాలి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:**ప్రతి ఒక్కరూ వివిపాట్లపై అవగాహన కలిగి ఉండాలని వెదురుకుప్పం ఉపతహసిల్దారు జయంత్ కుమార్ అన్నారు. శనివారం వెదురుకుప్పం మండల సమైక్య ఈసీ సమావేశంలో ఆయన పాల్గొని మాటాడారు. ఓటు హక్కు వినియోగం, ఓటు వేయడానికి మరియు వికలాంగులు యాప్ డౌన్లోడ్ చేసుకునే విధానంపై ఆయన విపులంగా వివరించారు. కార్యక్రమంలో ఏపీఎం కవిత, సీసీలు, ఈసీ సభ్యులు పాల్గొన్నారు.


ఓటు హక్కు పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## కుప్పం ఇంజనీరింగ్ కాలేజీలో అడ్వైజరీ బోర్డు మీటింగ్ కార్యక్రమం



బోర్డు మిటింగ్‌లో పాల్గొన్న పలువురు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ నందు న్యూ జెన్ ఐఈడిసి అడ్వైజరీ బోర్డు మీటి ంగ్ జరిగినది. ఈకార్యక్రమంలో కళాశాల చైర్మన్ బి.సి.నాగరాజ్, వైస్ చైర్మన్ డా.సునీల్ రాజ్, ప్రిన్సి పాల్ డా సుధాకర్ బాబు, ఆర్ డి డైరెక్టర్ డా. కోదండ రామయ్య, గవర్నమెంట్ అఫ్ ఇండియా తరపున డి. ఎస్.టి సైంటిస్టు డా. నవీన్ వశిష్ఠ మరియు ఇడి ఐఐ అహ్మదాబాద్ ప్రొఫెసర్ ఎస్.బి సరీన్ మొద లగు వారు పాల్గొన్నారు. డా. కోదండరామయ్య న్యూ జెన్ ఐ ఈ డి సి విద్యార్థులు సాధించిన అభివృద్ధి మరి యు విజయాల గురుంచి బోర్డు సభ్యులకి వివరి ం చారు. బోర్డు సభ్యులు కళాశాలలో ఏర్పాటు చేసిన సె ంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ పి. సి. బి డిజైన్ ప్రొటోటైప్ డెవలప్మెంట్, ఇన్నోవేషన్ త్రో లోట్‌లో గల సదు పాయాలను అడిగి తెలుసుకున్నారు. డా. నవీన్ వశిష్ఠ కళాశాల యాజమాన్యాన్ని , అధ్యాపక బృందా న్ని మ రి యు విద్యార్థులు సాధించిన విజయాలకు గాను అబినందిచారు. ప్రొఫెసర్ ఏస్.బి సరీన్ భారత ప్రభు త్వ ం తరపున గల వివిధ అవకాశాలను వివిరి ంచా రు. చివరగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞా పిక లను అందించి అభినందించారు. హనీ వెల్ టెక్నా ల జీస్ ట్రైనర్ చంద్ర ఆధ్వర్యంలో విద్యార్థులు అభివృద్ధి చేసిన డ్రోన్‌ని ప్రదర్శించారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో శనీశ్వర స్వామికి అభిషేకం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో శనివారం శనీశ్వర స్వామి అభిషేకం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు హాజరై శనీశ్వర స్వామిని దర్శించుకున్నారు.



శనేశ్వరునికి అభిషేకం చేస్తున్న అర్చకులు

## ఈవీఎంలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు.. కమిషనర్ డా. జె అరుణ



ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న కమిషనర్ అరుణ

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:**ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్) లో ఓటు వేసే విధానంపై ఓటర్లకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఏఈఆర్వో, కమిషనర్ డా. జె అరుణ చెప్పారు. శనివారం చర్చివీధిలోని మార్కెట్ వద్ద ఈవీఎంల పనితీరు, ఓటు వేసే విధానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా కమిషనర్ స్థానికంగా ఉన్న ఓటర్లకు ఈవీఎం, వీవీప్యాట్ ల పనితీరుపై అవగాహన కల్పించారు. ఈవీఎంలలో అభ్యర్థుల పేర్లు, గుర్తులు ఎక్కడ ఉంటాయి? ఓటు వేయాలంటే ఏ బటన్ నొక్కాలి? వేసిన ఓటు చెల్లుబాటు అయ్యిందా లేదా? తెలుసుకోవడం ఎలా అనే అంశాలపై అవగాహన కల్పించారు. వీవీప్యాట్ ద్వారా ఓటు ఏ గుర్తుకు పడిందో సరిచూసుకోవచ్చని తెలిపారు. ఈవీఎంలలో ఎలా ఓటు వేయాలో తెలియ పరుస్తూ నమూనా పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... ఎన్నికల కమిషన్, జిల్లా ఎన్నికల అధికారి వారి ఆదేశాల మేరకు ఈవీఎంల వినియోగంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నగరపాలక పరిధిలో పోలింగ్ కేంద్రాల్లోనూ ఈవీఎంల ప్రదర్శన, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఏసిపీ రామకృష్ణుడు, సీఎంఎం గోపి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



విరాళాన్ని అందచేస్తున్న దాతలు

## అన్నదానానికి విరాళం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదానంకి శ్రీకాళహస్తి పట్టణం కొండమిట్ట వాస్తవ్యులు రిటైర్డ్ టీచర్ పసుపులేటి ధనలక్ష్మి అన్నదానానికి 30,000 ముప్పై వేలు రూపాయలు శ్రీకాళహ స్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు సమక్షంలో దేవస్థానానికి విరాళంగా అందజేశారు. అనంతరం దాతలకు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేయించి స్వామి-అమ్మవార్ల శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమ ంలో దేవస్థానం సిబ్బంది చైర్మన్ సిసి సుదర్శన్ రెడ్డి, పసుపులేటి కామేశ్వరరావు, వేలూరు రమేష్, బాలా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హాకింగ్స్ విద్యార్థుల క్రాస్ కంట్రీ రేస్



రేస్‌లో పాల్గొన్న పలువురు

**కుప్పం, మేజర్‌న్యూస్:**ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో భాగంగా స్థానిక హాకింగ్స్ పాంశాల కళాశాల విద్యార్థులు బైపాస్ రోడ్డు లోని షాదీ మహల్ నుండి హాకింగ్స్ పాఠశాల వరకు క్రాస్ కంట్రీ రేస్ నిర్వహించారు. హాకింగ్స్ పాఠశాల మరియు కళాశాల చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్ ముఖ్య అతిథిగా విచ్చేసి రేస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ప్రతి చిన్న అవసరానికి వాహనాల వినియోగం అధికమవుతోందని, నడవ డం పూర్తిగా మరిచిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు .విద్యార్థి దశ నుండే నడకతో పాటు నడత కూడా చాలా అవసరమని విద్యార్థులకు హితువు పలికారు. ఆరోగ్య పరిరక్షణలో భాగంగా హాకింగ్స్ విద్యార్థులు రేస్‌లో హుషారుగా పాల్గొనడం పట్ల హర్షం వ్య క్తం చేశారు. గెలుపొందిన విజేతలకు ప్రశంసా పత్రాలతో పాటు బ హుమతులను అందజేశారు. దర్శకులు రఫీక్ మాట్లాడుతూ క్రాస్ కంట్రీ రేస్ విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన తల్లిద ండ్రులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక అవగా హన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నందుకు హాకింగ్స్ యాజమా న్య సభ్యుల్ని తల్లిదండ్రులు ప్రశంసించారు. ప్రిన్సిపాల్ అం టోనీ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ అరుణా సింగ్ చౌహన్, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.



బహుమతులను అందచేస్తున్న దృశ్యం

## ఉద్యోగులకు అండగా బొజ్జల సుధీర్ రెడ్డి



నిరసనలో పాల్గొన్న బొజ్జల సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**శ్రీకాళహస్తి తహసీల్దార్ కార్యాలయంలో జేఏసీ ఉద్యోగుల ఆధ్వర్యంలో పిఆర్సి, సిపిఎస్ రద్దు తదితర అంశాలపై నిరసన కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమానికి మద్దతుగా శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు పడుతున్న కష్టాలు బాధలు తెలుసని రాబోయే తెలుగుదేశం ప్రభుత్వం లో ఉద్యోగులకు న్యాయం చేస్తామని, శ్రీకాళహస్తి ఉద్యోగులకు అండగా నేను ఉంటానని తెలిపారు, సకాలంలో జీతాలు ఇవ్వలేని ఈ ప్రభుత్వం ఇంటికి పోయేరోజు దగ్గరలోనే ఉందని తెలిపారు. ఉద్యోగ నాయకులు బొజ్జల సుధీర్ రెడ్డికి ధన్యవాదములు తెలిపారు.

## విద్యతోపాటు క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ చూపండి : ఎంపీపీ లతా బాలాజీ



కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ లతాబాలాజీ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్** :గ్రామీణ స్థాయిలో చదువు విద్యార్థిని విద్యార్థులు విద్యతోపాటు క్రీడలపై శ్రద్ధ చూపాలని ఎంపీపీ లతా బాలాజీ అన్నారు. కార్వేటి నగరంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్రీడల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ రానున్న పదో తరగతి పరీక్షల్లో 100% సాధించి పాఠశాలకు గ్రామానికి మండలానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం క్రీడను ఎంపీపీ ప్రారంభించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్ర మంలో మండల విద్యాశాఖ విజయకుమార్, సర్పంచ్ ధనంజయవర్మ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు మాండయ్య, క్రీడాకారులు పాల్గొన్నారు.

## బెంగళూరు టిడిపి ఫోరంచే శిక్షణా కార్యక్రమం

**కుప్పం, మేజర్‌న్యూస్:**కుప్పం మున్సిపల్ కొత్తపేటలో 5వ యూనిట్, 5 బూతులు సంబంధించిన యువతకు బెంగళూరు టిడిపి ఫోరం వారిచే శిక్షణా కార్యక్రమంను కొత్తపేట భజన గుడిలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొత్తపేట సమస్యలు పై అభివృద్ధి పై కొత్తపేట యువకులు బెంగళూరు పోరం పలు సూచనలు చేశారు.రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుకి లక్ష్య మెజారిటీ లక్ష్యంగా ఎలా పనిచేయాలో బెంగళూరు ఫోరం వారు యువకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కుప్పం మున్సిపాలిటీ అధ్యక్షులు రాజ్ కుమార్,కొత్తపేట యూనిట్ ఇంచార్జ్ అప్పు ముకేశ్, 13వ పార్టీ అధ్యక్షులు లోకేష్ 14 మురళి, భరత్ విక్కీ మరియు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



బెంగళూరు ఫోరం వారు నిర్వహించిన శిక్షణా కార్యక్రమం

# శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

### తెలుగు యువతి రాష్ట్ర నాయకుడు అత్యంత కృష్ణ యాదవ్




మాట్లాడుతున్న తెలుగుయువత నాయకులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**శ్రీకాళహస్తి నియోజికవర్గ తెదేపా ఇంఛార్జి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఆదేశా నుసారం ఏర్పేడు మండలం పల్లంపేట తెదేపా పార్టీ కార్యాలయంలో ఏర్పేడు మండల శ్రీకాళహస్తి మండల తెలుగు యువత సమావేశం జరిగింది, తిరుపతి పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు అక్షింతల కృష్ణయాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అక్షింతల కృష్ణయాదవ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో అధికార పార్టీ ఆగడాలు ఎలా ఎదుర్కోవాలని యువతకు దిశ నిర్దేశం చేశారు, బొజ్జల గోపాలకష్ణారెడ్డి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో శ్రీకాళహస్తి ఏరి యా ఆసుపత్రి పక్క భవనంతోపాటు 100 పడకల ఆసుపత్రిగా చుట్టుపక్కల నియోజికవర్గాలకు ధీటుగా విశాలమైన స్థలంలో ఏర్పాటు చేయబడింది. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఒకప్పుడు జిల్లాలోనే రెండోవది పెరు గాంచిన స్కిట్ ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేయబడింది. శ్రీకాళహస్తిలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధంగా శ్రీ జ్ఞానప్రసూనాంభ నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీకాళహస్తి పారిశ్రామికంగా అభివృద్ధి చెందింది. గ్రీన్ ప్లే, రాక్ మాన్, కజరియా, సోమాని వంటివి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో వచ్చాయి. శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధి చేసింది, శ్రీకాళహస్తి మండల తెలుగు యువత అధ్యక్షుడు కొల్లూరు చరణ్ కుమార్ మాట్లాడుతూ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని గెలిపించుకుంటే యువత కి ఉద్యోగఅవకాశలు కలిపిస్తారు అని స్పష్టం చేశారు. ఏర్పడు మండల తెలుగు యువత అధ్యక్షులు గుణ యాదవ్ యువత అందరూ కలిసికట్టుగా తెలుగుదేశం పక్షనా ఉండాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి బి. రాజ్ కుమార్, శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు కిలారి మోహనకృష్ణ, శ్రీకాళహస్తి నియోజకవర్గం టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు కోబాకు లక్ష్మణ్, టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి పాల్వాయి హేమంత్, వేముల శ్రీకాంత్, సుబ్బు రాయల్, పవన్ రాయల్, వినోద్ తెలుగుదేశం నాయికులు,తెలుగు యువత పాల్గొన్నారు.

## రెండు లక్షల విలువ చేసే కర్ణాటక మద్యం స్వాధీనం

– డీఎస్పీ రాజగోపాల్ రెడ్డి



కర్ణాటక మద్యాన్ని విక్రయిస్తున్న వ్యక్తిని, మద్యాన్ని మీడియా ముందు ఉంచిన పోలీసులు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రెండు లక్షల విలువ చేసే కర్ణాటక అక్రమ మద్యం స్వాధీనం చేసుకొని, మద్యం విక్రయిస్తున్న ఓ వ్యక్తిని చిత్తూర్ టూ టౌన్ పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారని డీఎస్పీ రాజగోపాల్ రెడ్డి తెలిపారు. డీఎస్పీ తెలిపిన వివరాల మేరకు కర్ణాటక మద్యాన్ని చిత్తూరు పట్టణానికి తరలించి ప్రజలకు ఎక్కువ రేటుకు అమ్ముతున్న వ్యక్తులను పట్టుకొనుటకు గాను, వారిపై నిఘా వుంచి, చిత్తూరు జిల్లా ఎస్పీ జాషువా ఆదేశాల మేరకు రెండవ పట్టణ సీఐ ఉలశయ్య పర్యవేక్షణలో శనివారం ఉదయం, కర్నాటక మద్యం అక్రమ రవాణా గురించి రాబడిన రహస్య సమాచారం చిత్తూరు టౌన్, తేనెబండ, రాజీవ్ నగర్ కాలనీ సమీపంలోని నీవా నది ఏటివార గల ఆశ్రమం ప్రక్కన నిర్మాణంలో ఉన్న సెల్వి భర్త పన్నీర్ సెల్వం అను ఆమె ఇంటి వద్ద రాజా అను వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద రెండు లక్షల ఇరవై వేలు విలువ చేసే కర్నాటక మద్యం మద్యం అక్రమ రవాణాకు ఉపయోగించిన మోటార్ సైకిల్ ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. అతనిని విచారించగా, అతను చిత్తూరు టౌన్, తేనెబండ, రాజీవ్ నగర్‌కు చెందిన జయశంకర్ అలియాస్ జ్యోతి అను అతనితో కలసి రాబోవు ఎలక్షన్స్ నిమిత్తం కర్ణాటక నుండి అక్రమంగా మద్యం తీసుకొని వచ్చి, రాజీవ్ నగర్‌లోని నీవా నది ఏటి ప్రక్కన గల సెల్వి అను ఆమె యొక్క నిర్మాణంలోని ఇంటిలో స్టాకు పెట్టి అమ్ముకుంటూ, అక్రమంగా అమ్ముతున్నట్లు తెలిపారు. అరెస్టు కాబడిన రాజా ను రిమాండుకు తరలించడం జరుగుతుందన్నారు.

## పవన్ కళ్యాణ్ ఆశయాలను, సిద్ధాంతాలను బలపరచండి

– జనసేన పార్టీ ఇంచార్జ్ కోట వినుత చంద్రబాబు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇంటింటికీ ప్రచారంలో భాగంగా శ్రీకాళహస్తి పట్టణం, బహదూర్ పేటలో నాయకులు నక్కా ప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ వినుత కోటా నిర్వహించారు. పెద్ద ఎత్తున వినుతకి జనసైనికులు పూల వర్షంతో స్వాగతం పలికారు. శ్రీకాళహస్తి పట్టణంలో ప్రచారం నిర్వహించి రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ గ నాయకత్వం అవశ్యకతను వివరించడం జరిగింది. రాష్ట్ర ప్రజల కోసం పోరాడుతున్న జనసేన పార్టీని, పవన్ కళ్యాణ్ ని ఆదరించాలని, నియోజకవర్గంలో వినుత కోటాని ఆశీర్వదించి, గాజు గ్లాసు గుర్తుకి ఓటు వెయ్యాలని ప్రజలను కోరడం జరిగింది. మార్పు కోసం జనసేన పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరడం జరిగింది. పలు సమస్యలు వినుత దృష్టికి ప్రజలు తెలిపారు, ముఖ్యంగా రాత్రి వేళల్లో మద్యం బాబులు, గంజాయి మత్తులో మహిళలు ప్రజలను ఇబ్బందులు పెడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇంచార్జి తోట గణేష్, నాయకులు నక్కా ప్రసాద్, అఖిల్ సాయి, సుబ్బు, మునీంద్రా, ఉపాధ్యక్షులు రవి కుమార్ రెడ్డి, జ్యోతి రామ్, ప్రధాన కార్యదర్శులు పేట చిరంజీవి, కావలి శివకుమార్, కవిత, లక్ష్మి, రాజ్య లక్ష్మి, దండి రాఘవయ్య, పేట చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



జనసేన పార్టీ ప్రచారంలో కోటా వినుత చంద్రబాబు

## బోయకొండ గంగమ్మకు ప్రత్యేక పూజలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేపట్టారు. అమ్మ వారిని ఆలయ అర్చకులు అత్యంత సుందరంగా అలంకరించారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలనుండి సుమారు 7000మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి చంద్రమౌళి తెలిపారు. వీరికి చైర్మన్ నాగరాజ రెడ్డి, ఈ.ఓ చంద్రమౌళి, అధికారులు ఉచిత ప్రసాదాలు పంపిణీ చేశారు.



## కలెక్టర్‌ను అభినందించిన పిసి రాయలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఇటీవల బాధ్యతల స్వీకరించిన జిల్లా నూతన కలెక్టర్ డాక్టర్ లక్ష్మీ షాను కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పిసి రాయలు శనివారం మర్యాదపూర్వ కలసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. వివిధ కేంద్ర రాష్ట్ర సంప్రదింపుల కమిటీల అధ్యక్షుడిగా, సభ్యునిగా తాను చేపడుతున్న కార్యక్రమాల గురించి పీసీ రాయలు ఈ సందర్భంగా కలెక్టర్‌కు వివరించారు.

## జ్ఞానపరంపరలో శిక్షగ్రంధాలు ఎంతో అవసరం

### – జాతీయ సదస్సులో విసి ప్రొఫెసర్ రాణీసదాశివమూర్తి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భారతీయ జ్ఞానపరంపరలో శిక్షాగ్రంధాలు ఎంతో అవసరమని శ్రీవేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రాణీసదాశివమూర్తి అన్నారు. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, వేదభాష్య విభాగం ద్వారా భారతీయ జ్ఞానపరంపరలో శిక్షాగ్రంథముల గొప్పతనం అనే అంశం పైన జరుగుతున్న జాతీయ సదస్సు శనివారం విశ్వవిద్యాలయం రామారంజన్ ముఖర్జీ ఆడిటోరియంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీవేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రాణీసదాశివమూర్తి, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జీఎస్సార్ కృష్ణమూర్తి, మహామహోపాధ్యాయ సత్య వాగీశ్వర ఘనపాఠితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఆరంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జ్ఞానపరంపర అనేది భారతదేశానికి ఉన్న అపార సంపత్తు అని వివరించారు. మన ఋషులు భూత-భవిష్యత్-వర్తమానాలలో ఉన్న విషయాలను వారి దివ్యదృష్టితో వేల సంవత్సరాల పూర్వం భారతీయ వేదాలలో, శాస్త్రాలలో వర్ణించడం జరిగిందని తెలిపారు. భారతీయ సనాతన ధర్మానికి వేదాలు మూలమని, ఆ వేదాలలో ఉన్న జ్ఞానాన్ని తెలుసుకోవాలంటే వాటిలో ఉన్న వర్ణజ్ఞానం, స్వరజ్ఞానం, అర్థజ్ఞానం ఎంతో ముఖ్యమని వివరించారు. ఆ వర్ణ, స్వర, అర్థవిషయాలను శిక్షాగ్రంథాలలో చక్కగా వివరించడం జరిగిందని, అటువంటి శిక్షాగ్రంథాలు మనకు ఎంతో అత్యవసరమని చెప్పారు. వేదమంత్రోచ్చారణ సందర్భంలో తప్పుగా వర్ణోచ్చారణ చేస్తే దానివలన అభీష్టఫలం కాకుండా, అనర్థ ఫలం వస్తుందని అందువల్ల స్వర-వర్ణ-ఉచ్చారణలు చాలా స్పష్టంగా, దోషరహితంగా ఉండాలని వివరించారు. ఈ శిక్షాగ్రంథాలు ఉచ్చారణలో శుద్ధతను అందిస్తాయని తెలిపారు. ఇటువంటి చర్చాగోష్ఠి వేదభాష్యవిభాగం ద్వారా నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని వివరించారు. వేదజ్ఞానమే సర్వమానవాళికి మూలమని, అటువంటి వేదజ్ఞానాన్ని సరియైన పద్ధతిలో పొందాలంటే వేదాద్యయనం చేసేవారికి శిక్షాగ్రంథాలపై అవగాహన, జ్ఞానం అత్యంత అవసరమని తెలియజేశారు. అందుచేతనే వేదభాష్యవిభాగం ద్వారా శిక్షాగ్రంథాలపై ఈ జాతీయ సదస్సును రెండురోజులపాటు విశ్వవిద్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని వివరించారు. స్వర-వర్ణ-ఉచ్చారణ మొ. విషయాలు శిక్షాగ్రంథాలలో ఏ విధంగా వర్ణించారు అనే అంశాన్ని కూలంకషంగా చర్చించి, తద్వారా భావివేదసంరక్షకులకు ఆ జ్ఞానపరంపరను అందించాలనే సత్సంకల్పంతో ఈ గోష్టిని నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. అందరూ ఈ సదస్సులో పాల్గొని స్వర-వర్ణజ్ఞానాన్ని పొందాలన్నారు. అనంతరం అకాడమిక్ డీన్ ప్రొఫెసర్ టి.వి.రాఘవాచార్యులు మాట్లాడుతూ వేదంలోని విషయాలను సరళంగా, స్పష్టంగా తెలుసుకోవాలంటే శిక్షాగ్రంథాల జ్ఞానం అవసరమని, ఆ విషయాలన్నింటిని శిక్షాగ్రంథాలలో చక్కగా వర్ణించారని తెలియజేశారు. కార్యక్రమానికి కోఆర్డినేటర్‌గా వేదభాష్య విభాగం అధ్యక్షులు డా.నిరంజన మిశ్ర వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వివిధ విశ్వవిద్యాలయాల నుండి అధ్యాపకులు విశ్వవిద్యాలయలోని విభిన్న విభాగాల ఆచార్యులు, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాయులు కాంస్య విగ్రహం ప్రతిష్ఠించండి

### – ఫైబర్ విగ్రహం పెట్టి కాపుల మనోభావాలను దెబ్బతీయకండి : కాపు నాయకులు ఆవేదన



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విజయనగర సామ్రాజ్యాధిపతి శ్రీకృష్ణదేవరాయులు విగ్రహాన్ని లీలామహల్ కూడలిలో ఏర్పాటు చేశారని, ఫ్లై ఓవర్ నిర్మాణం నేపథ్యంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని తొలగించి నేడు ఆ స్థానంలో శుక్రవారం వైసీపీ నాయకులు ఫైబర్ విగ్రహాన్ని ఏర్పాటుపై కాపు సంఘం జిల్లా అధ్యక్షులు సరిత నాగరాజు రాయల్, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు నాగరాజు రాయల్, సింగంశెట్టి సుబ్బరామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాయలసీమ వైభవాన్ని చాటిన గొప్ప రాజు శ్రీకృష్ణ దేవరాయలు అని, అలాంటి మహోన్నత వ్యక్తి విగ్రహాన్ని పాలకులు ఫైబర్ తో తయారు చేయించి లీలామహల్ కూడలిలో సరైనది కాదన్నారు. ఫ్లై ఓవర్ నిర్మాణంలో తొలగించిన విగ్రహాన్ని ప్రకాశం పార్కులో పెట్టారని అప్పటి మున్సిపల్ కమిషనర్ అక్కడే ప్రతిష్టిస్తామని వాగ్దానం చేసి అక్కడ తొలగించారని అన్నారు. గతంలో దీనిపై అభినయ్రెడ్డిని కలిసి విగ్రహాన్ని లీలామహల్ కూడలిలో ఏర్పాటు చేస్తామని మాటిచ్చారన్నారు. విగ్రహం ఏర్పాటు చేయడంలో కాపు సంఘం తరపున ఎమ్మెల్యే భూముల కరుణాకర్ రెడ్డికి, డిప్యూటీ మేయర్ అభినయ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం విగ్రహాన్ని తమ కమిటీ వెళ్లి పరిశీలించగా ఫైబర్తో ఏర్పాటు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పైగా నాలుగు వేల రూపాయలు కూడా విలువ చేయని ఫైబర్ విగ్రహానికి 18 లక్షల రూపాయల ఖర్చుతో ఏర్పాటు చేస్తామని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. శ్రీకృష్ణదేవరాయల ఖ్యాతిని తగ్గించే ఇలాంటి పనులు మానుకొని, టీటీడీకి చెందిన శిల్పకళాశాలలో అందుబాటులో ఉన్న రాయలవారి విగ్రహాలలో మంచిది ఎంపిక చేసి లీలామహల్ కూడలిలో ప్రతిష్టించాలని, లేదా కాంస్య రాయలవారి విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుట్ట నాగరాజు రాయల్, చింతకాయల కృష్ణయ్యా, వెంకటరాయలు, వెంకటేష్, డాక్టర్ కరుణానిధి పాల్గొన్నారు.

## ఎమ్ వి ఆర్ కళాశాల లో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం

**గంగవరం మేజర్‌న్యూస్:** మండలం పరిధిలో ని ఎం.వి.ఆర్ డిగ్రీ కళాశాల నందు ఎస్‌విఐసిసిఏఆర్, టాటా, ట్రస్ట్ వారి చే శనివారం ఉచిత క్యాన్సర్ వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలగా కళాశాల కరస్పాండెంట్ యంవిఆర్‌రెడ్డి, టాటా, ట్రస్ట్ ఉపిఎం. హేమంతకుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మీసుధ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో- ఆర్డినేటర్ వాలంటీర్స్ పాల్గొని సహాయ సహకారాలు అందించారు. ఈ క్యాంపులో డాక్టర్. వెంకయ్య బాబు, రెడ్డి కుమార్. బృందం స్త్రీలకు సంబంధించిన క్యాన్సర్ పై అవగాహన, పురుషులకు సంబంధించి క్యాన్సర్ పై వేరు వేరుగా అవ గాహన కార్యక్రమాలు కల్పించారు. రక్తపోటు, మధుమేహం, హెపటైటిస్. బి,సి, నోటి క్యాన్సర్, రొమ్ముక్యాన్సర్ గర్భశయము కు సంబంధించిన క్యాన్సర్‌పై పరీక్షలు నిర్వహించి ముందస్తు తీసుకోవలిసిన జాగ్రత్తల గూర్చి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భము గా టా, టా, ట్రస్ట్ బృందమును యాజమాన్యం, యం. వి.ఆర్ రెడ్డి. ప్రమోద్ కుమార్, కిషోర్ కుమార్ కిషోర్ కుమార్ అభినదించారు.





## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** సమాజాభివృద్ధికి ఏర్పాటు చేసిన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి సింధు కోరారు. శనివారం పట్టణంలోని స్థానిక లినార్డ్ మున్సిపల్ హైస్కూల్లో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో భారత రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలని హక్కులతో పాటు బాధ్యతలను గుర్తించి జీవించడం అలవాటు చేసుకోవాలన్నారు. విద్యా హక్కు బాల్యవివాహాల చట్టంతో పాటు గుడ్ టచ్, బాడ్‌టచ్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. సమస్యలు ఎదురైనప్పుడు మానసికంగా కృంగిపోకుండా ధైర్యంతో సమస్యలను పరిష్కరించుకు నేందుకు కృషి చేయాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల చదువుల కోసం చేస్తున్న కృషికి ఫలితంగా ప్రతి ఒక్కరూ ఉన్నత ఆశయంతో చదువుకోవాలని కోరారు. ఈ సమావేశంలో న్యాయవాది వీరమోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు జ్యోతి, వాణిశ్రీ, శ్రీరాములరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాప్తాడు సిద్ధం సభకు బయలుదేరిన వైసీపీ శ్రేణులు



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** వరదయ్యపాలెం, బుచ్చినాయుడు కండ్రిగ, సత్యవేడు, నాగలాపురం, పిచ్చాటూరు, నారాయణవనం, కేవీబీపురం మండలాల నుండి రాయలసీమకు సంబంధించిన రాప్తాడు సిద్ధం సభకు వైసీపీ శ్రేణులు బయలుదేరారు. ప్రత్యేక బస్సులు, వివిధ రకాల వాహనాలలో సుమారుగా 5000 మందికి పైగా బయలుదేరినట్టు వరదయ్యపాలెం మండలం వైసీపీ కన్వీనర్ నాయుడు దయాకర్ రెడ్డి తెలిపారు. పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి పిలుపు మేరకు వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డికి మద్దతుగా రాప్తాడు సభను జయప్రదం చేసేందుకు, జగన్ మోహన్ రెడ్డిని మరల సీఎం చేసేందుకు వైసీపీ శ్రేణులు శక్తి వంచన లేకుండా పని ప్రారంభించారని దయాకర్ రెడ్డి తెలిపారు.

## అతిథి గృహం ప్రారంభానికి సిద్ధం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ట్రావెల్స్ బంగ్లాలో నిర్మించిన జడ్పీ అతిథి గృహం ప్రారంభానికి సిద్ధమవుతుందని జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం ఆయన అతిథి గృహాన్ని పరిశీలించారు. పెండింగ్లో ఉన్న పనులను సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు ప్రారంభోత్సవం తేదీని ఖరారు చేస్తామన్నారు. సుమారు రూ.2 కోట్లతో నిర్మించిన అతిథి గృహం అత్యంత నాణ్యతతో నిర్మించడం జరిగిందని తెలిపారు. అలాగే గెస్ట్ హౌస్ కు వేసిన నూతన రోడ్డు, ప్రహరీని సీఈవో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ మురుగప్ప, ఆర్డబ్ల్యూజి ఎస్డిఈఈ వెంకటేశ్వర్లు, ఏఎంసీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి, చంద్రహాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులను పర్యవేక్షించిన పీడీ



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** వరదయ్యపాలెం మండలం లోని నెల్లటూరు,కడూరు పంచాయతీలలో జరుగుతున్న మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి పథకంకు చెందిన ఉపాధి హామీ పనులను పీడీ సివి శ్రీనివాస ప్రసాద్ పర్యవేక్షించారు. ఆయన 100 రోజులు చేయవలసిన పని నేటికి 50 రోజులు జరిగిందని, పూర్తిగా వంద రోజులు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో ఏపీడి ప్రేమ్ కుమార్, ఏపిఓ కృష్ణయ్య, జేఈ స్వామిదాస్,టీఏ శ్యామ్ ప్రసాద్, తిరుపతి, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## తిరుపతికి చేరిన ఆంధ్రరాష్ట్ర సమితి బస్సు యాత్ర

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందాలని లక్ష్యంతో ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త బస్సు యాత్రను నిర్వహిస్తున్నామని సమితి వ్యవస్థాపకులు కోటేశ్వరరావు తెలిపారు. శనివారం సాయంత్రం బస్సు యాత్ర తిరుపతి చేరుకుంది. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకులు కోటేశ్వరరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధి కోసం 9 అంశాలతో కూడిన పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. అనంతరం బస్సు యాత్ర చిత్తూరు జిల్లాకు బయలుదేరింది. ఈ యాత్రకు ఆంధ్ర రాష్ట్ర సమితి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సంక్షేమ సారథి జగనన్న పాలన మళ్లీరావాలి

### - చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి



**చంద్రగిరి, మేజర్‌నూస్య:** జగనన్న సంక్షేమ పాలన మళ్ళీరావాలి.. అప్పుడే రాష్ట్రంలో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉంటారు... దీనికోసం చంద్రగిరి నుంచి బరిలో నిలుస్తున్న మోహిత్ రెడ్డి విజయాన్ని మొదటి గెలుపుగా జగనన్నకు కానుక ఇచ్చేందుకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అభ్యర్థించారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి ముందు చూపుతో చేసిన అభివృద్ధి పనులతో చంద్రగిరి నియోజకవర్గ రూపురేకలు మారాయని.. చంద్రగిరి చరిత్రలో జగనన్న పాలన చిరస్మరణీయంగా నిలుస్తుందని ఆయన వెల్లడించారు. శనివారం చంద్రగిరి మండలం రంగంపేట గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాల జాబితాలను అందజేశారు. తండ్రికి తగ్గ తనయునిగా జనం ముందుకు వచ్చిన తన అన్నయ్య మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలంటూ కోరారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నా.. అధికారంలో ఉన్నా.. అనునిత్యం చంద్రగిరి ప్రజల సంక్షేమం కోసం కృషి చేశారని, కరోనా వంటి కష్టం వచ్చినా.. వరదలు వంటి విపత్తు వచ్చినా.. ఎవ్వరికి ఏ ఆపద వచ్చినా.. నేనున్నాను అంటూ అండగా నిలిచారంటూ గుర్తు చేశారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఎక్కడా లేని విధంగా దాదాపు 1000 కోట్ల రూపాయలు ఖర్చుతో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చరిత్ర సృష్టించారన్నారు.

# వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలి

### - కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలిపిన వర్కర్లు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఒప్పంద సేవలు కింద పనిచేస్తున్న వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలని కార్మికులు డిమాండ్ చేశారు. శనివారం వ్యవసాయ కళాశాల వద్ద నిరసన చేపడుతున్న కార్మికులకు మద్దతుగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి సాయి లక్ష్మి, ఎస్.ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు అక్బర్ తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. బేసిక్ పే డిఏసిసిఏ తో కూడిన వేతనాన్ని ఇవ్వాలన్నారు. అగ్రికల్చర్ పరిధిలోని రీసెర్చ్ స్టేషన్లలో పనిచేస్తున్న కాంట్రాక్టు లేబర్ వివరాలను, రీసెర్చ్ స్టేషన్ లో నమోదు చేసి వారిని టైం స్కేల్ వర్కర్లకు గుర్తించాలని డిమాండ్ చేశారు. అగ్రికల్చర్ పరిధిలోని వివిధ రీసెర్చ్ స్టేషన్లో పనిచేస్తున్న కాంటాక్ట్ లేబర్ ను ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ లో చేర్చాలని, కాంట్రాక్ట్ లేబర్ కు సంవత్సరం మొత్తం పని చూపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కార్యాలయాల్లో పనిచేస్తున్న స్లీపర్ అటెండర్ పోస్టుల్లో వారికి ప్రాధాన్యత కల్పించి, ప్రభుత్వం ఔట్సోర్సింగ్ కార్మికులకు ఇస్తున్న ప్రమాద సహజ మరణ నష్టపరాన్ని ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్మిక శాఖ ఆదేశాల ప్రకారం కాంట్రాక్టు లేబర్ కు పండుగల్లో సెలవులు అమలు చేయాలని కోరారు. కార్మికులకు పైన తెలిపిన డిమాండ్లను అమలు చేయకపోతే భారీ ఎత్తున పోరాటాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్ జయ చంద్ర, యూనియన్ నాయకులు వరలక్ష్మి, రాకేష్, చంద్రమ్మ, సుబ్బు, ముని, లక్ష్మి, రాధా, రేవతి పాల్గొన్నారు.

# మేమంతా జగనన్న సైన్యం

### - సిద్ధం బహిరంగ సభకు మండలం నుండి 500 మంది నాయకులు పయనం

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మేమంతా జగనన్న సైన్యం అని...సిద్ధం కార్యక్రమానికి మేమంతా సిద్ధమంటూ...శనివారం సిద్ధం కార్యక్రమానికి సంఘీభావంగా పెనుమూరు మండలంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున స్థానిక పెనుమూరు క్రాస్ నుండి పెనుమూరు మండలంలోని చిప్పారపల్లి గ్రామం వరకు బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేడు చేపడుతున్న అనంతపురంలోని రాప్తాడు లో సిద్ధం కార్యక్రమానికి మండలం నుండి మేమంతా జగనన్న సైన్యంల ముందుకు తరలి వస్తున్నామని ఆయన అన్నారు. అనంతరం జిల్లా వైకాపా కార్యవర్గ సభ్యుడు దూది మోహన్ మాట్లాడుతూ సిద్ధం కార్యక్రమానికి మా సంఘీభావం తెలుపుతూ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి నాయకత్వాన్ని బలపరుస్తూ స్వచ్ఛందంగా పెనుమూరు మండలంలో సుమారు 1000 మంది పైగా పెనుమూరు క్రాస్ నుండి సిద్ధం కార్యక్రమానికి సంఘీభావంగా బైక్ ర్యాలీ చేపట్టడం రాబోవు ఎన్నికల్లో విజయకేతనం మోగించేందుకే తమ సిద్ధంగా ఉన్నామని అన్నారు. జరగబోవు అనంతపురం రాప్తాడులో మనకి మండలం నుండి 500 మందికి పైగా బయలు దేరుతున్నట్లు గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ఎంపీటీసీ యశోద రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం సి చైర్మన్ కమలాకర్ రెడ్డి, వైకాపా మండల యూత్ అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి, జిల్లా మైనారిటీ ఆర్థికో ఆప్షన్ నెంబర్ ఆమీన్ బాయ్, సర్పంచులు మురళి కుమార్ రెడ్డి, నవీన్ రెడ్డి, జయ చంద్రారెడ్డి, హరికృష్ణ ,లక్ష్మీపతి, దాము, మనోహర్, రవి తదితర పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



పెనుమూరులో సిద్ధం కార్యక్రమానికి సంఘీభావంగా బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న వైకాపా నాయకులు

## ఎన్నికల విధులకు మాజీ సైనికుల సేవలు అవసరం



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** జిల్లాలోని మాజీ సైనికులకు ఎలక్షన్ డ్యూటీ చేయుటకు ఆసక్తి గల 60 సంవత్సరాల్లోపు మాజీ సైనికులు మీ ఆర్మీ నెంబర్, ర్యాంక్, అడ్రస్ ఆధార్ నెంబర్‌తో జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయం, చిత్తూరులో ఈ నెల 19వ తేదీ సోమవారంలోపల మీ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఆర్. విజయశంకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## 21న చాముండేశ్వరి దేవి ఆలయ వార్షికోత్సవం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని తూర్పు మోగసాలలో నిర్మించిన శ్రీ చాముండేశ్వరి దేవి ఆలయ వార్షికోత్సవం ఈ నెల 21, 22 తేదీలలో వైభవంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు జెట్టి కులస్తులు ఏర్పాట్లు చేపట్టారు. 21న స్వస్తినా వాచనం, గణపతి పూజతో ప్రారంభమై 22 న కలశారాధన, శాంతి హెూమం, మహా పూర్ణాహుతి, పంచామృతాభిషేకం నిర్వహిస్తామన్నారు. రెండు రోజులపాటు జరిగే పూజ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## మూట్ కోర్టు అంశంపై వర్క్‌షాప్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని న్యాయ శాస్త్ర విభాగంలో 'మూట్ కోర్టు' మీద వర్క్ షాప్ హెడ్ఆఫ్‌దిలా డిఫరెంట్ మాధురీ పరదేశి ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సీతా కుమారి, డాక్టర్ సునీత కాణిపాకం, డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని పాల్గొన్నారు. ఈ కార్యాసాలకు మద్రాస్ హైకోర్టు అడ్వకేట్ విగ్నేష్ హాజరై న్యాయ విద్యార్థి దశలో మూట్ కోర్ట్స్ ప్రాముఖ్యత, వాటి వలన వచ్చే అనుభవం, మూట్ కోర్టు మెమోరియల్ ఏవిధంగా డ్రాఫ్ట్ చేయాలి, ఏ అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్న విషయాలను విద్యార్థులకు విషధీకరించారు.

## పాలకల విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



**ఐరాల, మేజర్‌న్యూస్:** 2022-23 విద్యా సంవత్సరానికి గాను జిల్లా వ్యాప్తంగా జరిగిన ఇన్ స్పైర్ మనక్ పోటీలలో ఐరాల మండలం పోలకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి చదివిన విద్యార్థి పి. తోరణ్ చౌదరి ప్రదర్శించిన ఎగ్జిబిట్ పకృతిలో లభించే వనరులైన వేప, తులసి ఆకులు, మెంతులు, పసుపు, వట్టివేరు, పేపరు గుజ్జు తో రూపొందించిన ఆహార ధాన్యాలు ఎక్కువకాలం పాడవకుండా నిల్వ చేయుటకు ఉపయోగించే ఎగ్జిబిట్ ఆహార ధాన్యాల సంరక్షణ బ్యాగు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ వినూత్నమైన ఎగ్జిబిట్ రూపకల్పనలో పాల్గొన్న సైన్సు ఉపాధ్యాయులు పి.శంకర్ రెడ్డి, పి.నందకుమార్, ఎస్.మనోరమ కృషి అభినందనీయమని ఎంఈవోలు రుసేంద్రబాబు, దామోదర్ నాయుడు, ప్రధానోపాధ్యాయురాలు ఎం. శాంతకుమారి తెలిపారు.

## టాటా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** టాటా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో సాయినగర్ డిగ్రీ కళాశాల ఆవరణంలో శనివారం ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సాయినగర్ యంవిఆర్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ హేమంత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ క్యాంపులో డాక్టర్ వెంకయ్య బాబు, డాక్టర్‌రెడ్డి కుమార్ బృందం స్త్రీలకు సంబంధించిన క్యాన్సర్‌పై అవగాహన పురుషులకు సంబంధించి క్యాన్సర్ పై వేరు వేరుగా అవగాహనా కార్యక్రమం నిర్వహిం చారు. రక్తపోటు,మధుమేహం, హెపటైటిస్‌బి, హెపటైటిస్‌సి, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయంకు సంబంధించిన క్యాన్సర్ లపై పరీక్షలు నిర్వహించి ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తల గూర్చి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ సుధ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సహాయ సహకారాలు అందించగా టాటా ట్రస్ట్ బృందం, యంవిఆర్ డిగ్రీ కళాశాల యాజమాన్యము యం.సి.ఆర్ రెడ్డి, ప్రమోద్ కుమార్, కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు తిరిగి అమలు కావాలంటే జగన్మోహన్ రెడ్డిని సీఎం చేయాలి



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో నిరుపేదలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు తిరిగి అమలు కావాలంటే ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి చేయాలని ఎంపీపీ లతా బాలాజీ, మండల కన్వీనర్ శేఖర్ రాజు అన్నారు. శనివారం కార్వేటినగరం స్థానిక గ్రామ దేవత బంగారం ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించుకుని కార్వేటి నగరం పురవీధుల్లో 2000 ద్విచక్ర వాహన ర్యాలీని నిర్వహించి, పద్మ సరస్సు, సురేంద్ర నగరం, డిఎం పురం, కేఎంపురం, కృష్ణాపురం క్రాస్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి గెలుపుకి గెలిపించుకుంటాం అదేవిధంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎక్సైజ్ మంత్రి నారాయణస్వామి ఓట్లు వేసి తిరిగి ఎమ్మెల్యేగా గెలిపించుకోవ డానికి ప్రతి కార్యకర్త సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త ఐక్యమత్యంగా ఉండి పార్టీ విజయానికి కృషి చేయాలి అన్నారు. కార్వేటినగరం మండలాన్ని దత్తత తీసుకొని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి దాదాపు 200 కోట్లతో ఇంటి పనులు చేపట్టార న్నారు. ఈ ర్యాలీలో సింగిల్ విండో అధ్యక్షులు లోకనాథ్ రెడ్డి, మాజీ తుడా ప్లానింగ్ అధికారి కృష్ణారెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు దేవకి లోకనాథ్ రెడ్డి, సర్పంచులు ధనంజయవర్మ, బారతి ధన శేఖర్ వర్మ, దివ్య, గుణవతి, సుందర్ రాజ్ ఆ దాం, శేఖర్ రెడ్డి శేషాద్రి, మాజీ కృష్ణాపురం జలాశయం అధ్యక్షులు చందు రాజు, ఎంపీటీసీ సభ్యులు ధన శేఖర్ యాదవ్, మురుగయ్య, శ్రీనివాసులు, నందిని, కమలమ్మ, వైయస్సార్సీపి నాయకులు మునికృష్ణ, మురుగయ్య, వరాలు రెడ్డి, రాజారెడ్డి, వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## షార్ట్ ఫిల్మ్ రిలీజ్ చేసిన డాక్టర్ సురేష్ బాబు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని దుంకుమానుపల్లికి చెందిన వర్షిత్ సాయి సామాజిక స్పృహతో నిర్మించిన షార్ట్ ఫిల్మ్ జై దేవ్ విడుదలను ఆన్లైన్ వేదికగా డాక్టర్ సురేష్ బాబు చేతుల మీదుగా విడుదల చేయడం జరిగినది. ప్రస్తుతం యువత ఒక లక్ష్యం పెట్టుకుని లక్ష్య సాధన కోసం శ్రమించాలి అని షార్ట్ ఫిల్మ్ రిలీసింగ్ సందర్భంగా సురేష్ బాబు తెలిపారు. ఈ షార్ట్ ఫిల్మ్ ద్వారా ప్రస్తుత సమాజంలో యువత ఎలా డ్రగ్స్‌కు బానిసలు అవుతున్నారో చూపారని, డ్రగ్స్ మాఫియాను నిర్మూలించే ఆలోచన చాలా బావుందని టీమ్ మొత్తానికి ఆయన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో శివ శంకర్, చంద్రమోహన్, సురేశ్‌కుమార్, లిఖిత్, కేశవ, ప్రేమ్, చేతన్ సాయి పాల్గొన్నారు.



### పెద్ద సైకో పిల్ల సైకోల పరిపాలన అంతం కావాలి..

# సైకిల్ పరిపాలన రావాలి

- జగన్ రెడ్డి పరిపాలనను అసహ్యించుకుంటున్న మైనార్టీలు
- చంద్రబాబుతోనే ముస్లింల అభివృద్ధి
- కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ బాషా



**గుడుపల్లి, మేజర్‌న్యూస్:** ముస్లింలకు మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని ముస్లింలు అసహ్యించుకుంటున్నారని కుప్పం నియోజకవర్గం పరిశీలకులు గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు శనివారం గుడిపల్లి మండలం మైనార్టీ నాయకులతో కలిసి కొడదాంపల్లి నందు ఇంటింటికి వెళ్లి జగన్ రెడ్డి ముస్లింలకు చేసిన మోసాన్ని ఆయన వివరించారు. ఈ సందర్భంగా గాజుల ఖాదర్బాషా మాట్లాడుతూ వైసీపీ పాలనలో ముస్లింలకు అన్ని విధాలా అన్యాయం జరిగిందని. పార్లమెంటులో ముస్లింల మనోభావాలు దెబ్బ తినేలా ఎన్డీఏ ప్రవేశపెట్టిన ఎన్ ఆర్సి యూసీసీ త్రిబుల్ తలఖ్ అన్ని బిల్లులకు వైసీపీ మద్దతు తెలిపిందని అన్నారు. చంద్రబాబు నాయుడు కేంద్రంతో మద్దతు ఉన్నా కూడా ముస్లింలకు అనేక రకాలుగా దేశంలో ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టని పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు వైసీపీ పరిపాలనలో ముస్లింలకు భద్రత లేకుండా పోయిందన్నారు ముస్లింలపై హత్యలు జరుగుతున్నాయి, దాడులు జరుగుతున్నాయి అనేక అక్రమ కేసులు పెడుతున్నారని చంద్రబాబు పరిపాలనలో ముస్లింలపై ఏ ఒక్క దాడిగాని అక్రమ కేసులుగాని బణాయించలేదన్నారు అదే చంద్రబాబు నాయుడు గొప్ప తనం అన్నారు. వైసీపీని కాలగర్భంలో కలుపుతారని తెలిపారు. అదేవిధంగా మైనారిటీ కార్పొరేషన్ ద్వారా పేద ముస్లింలకు అందాల్సిన సబ్సిడీ రుణాలు అండలేదన్నరు. షాదీ ముబారక్ పెళ్లి కానుకను కుడా వైసీపీ ప్రభుత్వం నిలిపేసినదన్నారు. రాష్ట్రంలో ముస్లింల అభివృద్ధి, సంక్షేమం టీడీపీతోనే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో ముస్లింల అందరూ టీడీపీను గెలిపించి, వైసీపీ అరాచక పాలనకు చరమ గీతం పాడుతారాన్నారు. కుప్పం నందుగల ప్రతి గ్రామంలో చంద్రబాబు చేసిన అభివృద్ధి కళ్ళకు కనపడుతుందని చెప్పారు వైసీపీ పరిపాలనలో జరి గిన అభ్యర్ధి శూన్యమని ప్రజలే చెబుతున్నారని తెలిపారు . ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ కోఆప్షన్ సభ్యులు సర్దార్, షాదీ ఖానా కమిటీ మాజీ చైర్మన్ అన్సర్ గుడిపల్లి మండల నాయకులు మహబూబ్ బాషా, మునీర్, జనసేన మండల ఇన్చార్జ్ అమీర్, మాజీ సర్పంచ్ రమేష్, ప్రచార కార్యదర్శి ముజీబ్, గుడిపల్లి మండలం మైనార్టీ అధ్యక్షులు షంషేర్, నాజిల్ ఫయాజ్, ఇబ్రహీం, బర్కత్ ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఆత్మరక్షణ విద్య అనివార్యం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మహిళలకు ఆత్మ రక్షణ విద్య అనివార్యమని జాతీయ లెవెల్, స్టేట్ లెవెల్ సర్టిఫైడ్ పొందిన టీ. లావణ్య కుమారి అన్నారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 7 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్.పి.మాధవి ఆధ్వర్యంలో మహిళలకు ఆత్మరక్షణపై శిక్షణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నేషనల్ లెవెల్, స్టేట్ లెవెల్ సర్టిఫైడ్ పొందిన టీ లావణ్య కుమారి పాల్గొని వి.పూజ, ఎం.దివ్య పూజలకు శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళ భయాన్ని, కోపాన్ని అధిగమించాలన్నారు. అంతేకాకుండా కోపాన్ని ఆయుధంగా మలుచుకొని ఉపయోగించుకొని ఎవరు వచ్చినా సహాయం చేస్తారని ఎదురు చూడకుండా ధైర్యంగా మనల్ని మనమే ఎలా కాపాడుకోవాలో శిక్షణ ద్వారా నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్, మైక్రోబయాలజీ, బయో కెమిస్ట్రీ, ఎకనామిక్స్ విద్యార్థినులు, ఉమెన్స్ స్టడీ సెంటర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్. కే. రాణి రీసెర్చ్ అసిస్టెంట్ ప్రీతి పాల్గొన్నారు.

# చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### - జేఏసీ చైర్మన్ సి సెంచురత్నం



తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న దృశ్యం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల సమస్యల సాధన కోసమే ఉద్యమాలు చేస్తున్నామని జిల్లా పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి, ఏపీ ఎన్జీవో శ్రీ కాళహస్తి తాలూకా అధ్యక్షులు జేఏసీ చైర్మన్ సి చెంచురత్నం యాదవ్ అన్నారు. శనివారం రాష్ట్ర నాయకులు ఇచ్చిన పిలుపు మేరకు శ్రీ కాళహస్తి తహసిల్దార్ కార్యాలయం ముందు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిరసన దీక్షను చేపట్టారు . ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ చెంచురత్నం యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వంతో జరిపిన చర్చలు విఫలం అవడంతో తాము రాష్ట్ర నాయకులు ఇచ్చిన పిలుపు మేరకు కార్యాచరణ రూపొందించి సమస్యల సాధన కోసం నిరసన దీక్షలను చేపట్టినట్లు తెలిపారు 12వ పిఆర్సి ,ఐ ఆర్ కూడా ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైనట్లు తెలిపారు .సిపిఎస్ రద్దు చేయాలని పెండింగ్ నిధులు మంజూరు చేయాలని కోరారు. 30 శాతం మధ్యంతర మృతిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీల్లో భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే సిపిఎస్ రద్దు చేస్తామని ఉద్యోగులకు మర్చిపోలేని గిఫ్ట్ ఇస్తామని తెలుపుతూ ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వం అయితే తమ సంక్షేమాన్ని కోరుతుందో ఆ ప్రభుత్వానికే తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు ఈనెల 14 ,15 ,16 తేదీల్లో జరిగిన నిరసన కార్యక్రమాలను విజయవంతం చేశారని పేర్కొన్నారు. ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు కూడా తీసుకోలేని పరిస్థితి ఏర్పడుతోందని పెండింగ్ కూడా ఇవ్వడం లేదని జిపిఎఫ్ ఏపీజిఎల్ఐ వాటితో రుణాలు కోసం దరఖాస్తు చేసుకుంటే ఎప్పటికో మంజూరు చేస్తున్నారని సరెండర్ లీవ్‌లు పెట్టుకున్న వారికి కూడా ఇప్పటివరకు నిధులు మంజూరు చేయలేదని పేర్కొన్నారు . ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరాలంటే ఉద్యోగులు ప్రభుత్వానికి వారధిగా ఉన్నారన్న విషయాన్ని గుర్తించుకోవాలని పేర్కొన్నారు . ఈనెల 21వ తేదీన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం ఉంటుందని అనంతరం 27వ తేదీ చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఏపీ జెఏసి కార్యదర్శి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ 12వ పిఆర్సి కమిషన్ వేశారు కానీ ఆయన ఎవరో కూడా తెలియదన్నారు ఈ ప్రభుత్వంలో మాట్లాడే అవకాశం కూడా లేదన్నారు మార్చి 6న చిట్టచివరి మంత్రివర్గ సమా వేశం ఉంటుందని పేర్కొన్నారు. ఏపీఎస్ఆర్టీసీ జిల్లా ఉపాధ్యక్షులు వన శేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందరినీ సమానంగా చూడాలని లేకపోతే తాము ఎంతటి పోరాటాల కైనా సిద్ధంగా ఉంటామని తెలిపారు అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో ఏపీ పంచాయతీ రాజ్ మినిస్ట్రీయల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, ఏపీ ఎన్జీవో శ్రీ కాళహస్తి తాలూకా అధ్యక్షులు జేఏసీ చైర్మన్ సి చెంచురత్నం యాదవ్, ప్రధాన కార్యదర్శి సూర్య ప్రకాష్, నాగరాజు, ఆర్టీసీ ఎన్ఎంయూ నాయకులు శివకుమార్, మోహన్ బాబు, ఓ విజయ్ కుమార్, భాస్కర్, గిరిధర్, మురళి, సుధాకర్, గోపాల్, వెంకటాద్రి, వెంకయ్య, గణేష్, ఈశ్వర బాబు, జనార్ధన్, గంగాధరం, చిరంజీవి బాలు, వంశీ, చక్రధర్, సురేష్, లక్ష్మీప్రసాద్, సుహాసిని, లక్ష్మీదేవి ముని కుమారి, పంచాయతీ కార్యదర్శులు చెంచయ్య, భార్గవ్ సత్యం, ముని రత్నం, సిపిఎస్ నాయకులు సుబ్బారెడ్డి, పెన్షనర్లు ప్రభాకర్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

## - జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు


అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఎన్నికల విదులు ఎప్పుడు కొత్తగానే ఉంటుందని జిలా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు తెలిపారు. శనివారం జెసి క్యాంపు ఆఫీసు నుండి ఎలక్షన్స్, పోలింగ్ కేంద్రాల పరిశీలన, రేషన్ పంపిణీ, హౌస్ సైటీస్, అంశాలపై ఆర్డీఓలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, విఆర్ఓలు, బియల్ఓలు, పంచాయతీ సెక్రటరీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ గతంలో ఎన్ని సార్లు ఎన్నికల విధులు నిర్వహించిన కొత్తగానే ఉంటుందన్నారు. 18 సంవత్సరాల నుండి 21 సంవత్సరాల లోపు యువత ఫారం 6 ద్వారా ఓటర్‌గా నమోదు చేసుకొని వారు స్కూల్ సర్టిఫికేట్, ఆధార్, బర్త్ సర్టిఫికెట్‌ను ఈఆర్ఓలు పరిశీలించిన తర్వాతనే జిల్లా కలెక్టరేట్ నందు వెరిఫై చేయించుకోవాలన్నారు. ఫారం 7కు సంబంధించి డబ్బుల్ ఎంట్రీలు, డ్యూబుల్ కేట్,మరణించిన వాటిని మళ్ళీ ఒక్కసారి పరిశీలించాలని, ఫారం 8కు సంబంధించి తహశీల్దార్లు స్వయంగా ఫీల్డ్‌కు వెళ్లి పరిశీలించాలన్నారు.ఓటర్ జాబితాకు సంబంధించి న్యూస్ పేపర్ ల లో వచ్చిన అంశాలకు సంబంధించి సంబంధిత మండల తహశీల్దార్లు వెరిఫై చేసి వాటికి సంబంధించిన నివేదికను కలెక్టర్ కార్యాలయం పంపించాలన్నారు. 6,7,8 ఫార్మ్స్‌కు సంబంధించి ఇతరులపై ఆధార పడవద్దు అని తహశీల్దార్‌లు స్వయంగా అప్ లోడు చేయాలన్నారు.మీ పరిధిలోని పోలింగ్ కేంద్రాల వద్ద పెయింటింగ్ వేయించి సర్కిల్ లోపల పోలింగ్ కేంద్రం నెం. నియోజకవర్గం నెం వేయించడంతో పాటుగా ఈఆర్ఓ, ఆర్ఓ, ఏ ఈ ఆర్ఓ, బియల్ఓ, ఎస్‌హెచ్ఓల హెూదా ఫోన్ నెంబర్లు వేయించాలని తహశీల్దార్ లను ఆదేశించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 15 వందలపై ఓట్లు ఉన్న పోలింగ్ కేంద్రాలకు గుర్తించి వాటికి అదనంగా పోలింగ్ కేంద్రం ఏర్పాటు కు సంబంధించి ప్రపోజల్స్ పంపించాలన్నారు. హౌస్ సైట్లు రిజిస్ట్రేషన్ కు సంబంధించి విఆర్ఓలు పంచాయతీ సెక్రెటరీలు సమన్వయం చేసుకొని రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. రిజెక్ట్ చేసిన వాటిని మళ్లీ ఒకసారి తహశీల్దార్‌లు పరిశీలించాలని, గతంలో పంపిణీ చేసిన ఇల్లు పట్టాలు వాటిలో రిజెక్ట్ అయిన వాటిని మళ్ళీ ఒక్కసారి పరిశీలించిన తర్వాత 90 డేస్‌లో ఇంటి పట్టాలకు వచ్చి దరఖాస్తులను పరిశీలించాలన్నారు. ఎఫ్‌పి షాపుల ద్వారా రేషన్ పంపిణీ కి సంబందించి డిటిలు దగ్గర ఉండి పంపిణీ పూర్తి చేయాలని ఇంకా కొన్ని మండలాలలో చాలా తక్కువుగా పంపిణీ చేయడం జరిగిందని వెంటనే పూర్తిస్థాయిలో పంపిణీ చేయాలని సంబందించిన తహశీల్దార్‌లను ఆదేశించారు. చిత్తూరు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హల్ నుండి డిఆర్ఓ.బి. పుల్లయ్య, డిప్యూటీ కలెక్టర్ వెంకట శివ, ఆర్డీఓలు, తహశీల్దార్‌లు, విఆర్ఓలు, పంచాయతీ సెక్రటరీలు, బియల్ఓలు వారికి సంబందించిన కార్యాలయాల నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.


రాజధాని ఫైల్స్ సినిమాను వీక్షిస్తున్న జి జే యం, ఇతర తెలుగుదేశం నాయకులు.

# రాజధాని ఫైల్స్ సినిమాను అడ్డుకోవడం జగన్ మోహన్ రెడ్డి పిచ్చికి పరాకాష్ట

## - తెలుగుదేశం పార్టీ నాయకులు గురజాల

**చిత్తూరు అర్బన్ మేజర్న్యూస్:** అమరావతి రాజధాని నిర్మాణానికి బంగారు లాంటి పచ్చని పంటలు పండే 33 వేల ఎకరాలు వ్యవసాయ భూములను ఇచ్చిన సన్న చిన్న కారు రైతులు,బడుగు బలహీన వర్గాల రైతుల త్యాగాలను అవమానిచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రవర్తిస్తోందని తెలుగుదేశం పార్టీ నాయకులు గురజాల జగన్ మోహన్ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టు తీర్పుతూ విడుదలైన చిత్రాన్ని గురజాల జగన్మోహన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ పలువురు తెలుగుదేశం నాయకులు స్థానిక రాఘవ థియేటర్లో వీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాత్ర 2 సినిమాకు ప్రభుత్వమే జీవో జారీ చేసి కలెక్టర్ ల ద్వారా సర్కులర్ ను జారీ చేసి వాలంటీర్లను పురమయించి డ్వాక్రా సంఘాలు సచివాలయ సిబ్బంది అంగన్వాడి సిబ్బంది ప్రభుత్వ ఈ సినిమా చూడాలని బలవంత పెట్టడం జగన్మోహన్ రెడ్డి పిచ్చికి,వికృత పరిపాలనకు పరాకాష్ట కాదా హైకోర్టులో జగన్మోహన్ రెడ్డి వేసిన స్టేట్ పిటిషన్ కొట్టేసి రాజధాని ఫైల్స్ సినిమా ఆడడానికి అనుమతులు మంజూరు ఉత్తర్వులు జగన్మోహన్ రెడ్డికి చెంపపెట్టు లాంటి గుణపాఠం జగన్మోహన్ రెడ్డి ఇన్ని కుట్రలు చేసినా అమరావతి రాజధాని రైతులకు చేసిన ద్రోహాన్ని, మోసాలను, అధికార అడ్డం పెట్టుకుని అణచివేసిన విధానాలన్నీ కూడా ఈ సినిమా ద్వారా ప్రజలందరూ చూసి చైతన్యవంతులై వచ్చే ఎన్నికలలో వైసీపీ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించి తెలుగుదేశం పార్టీకి పట్టం కడతారని తెలుపుతూ ఇకనైనా వైసీపీ నాయకులు ఇలాంటి పిరికిపంద చర్యలు మానుకోవాలని హెచ్చరించారు.

# ఎస్వీయూలో ముగిసిన అంతర్జాతీయ సదస్సు

## - పరిశోధనల విశ్లేషణలో సాంఖ్యక శాస్త్రం పాత్ర కీలకం : ఆచార్య మైఖేల్ గాలో

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వివిధ రంగాలలోని పరిశోధనల విశ్లేషణలో సాంఖ్యక శాస్త్రం పాత్ర కీలకం అని ఇటలీ విశ్వవిద్యాలయం, సాంఖ్యక శాస్త్ర విభాగానికి చెందిన ఆచార్య మైఖేల్ గాలో అన్నారు. ఎస్వీయూ స్టాటిస్టిక్స్ విభాగంలో "మోడ్రన్ స్టాటిస్టిక్స్ ఫర్ రీసెంట్ డెవలప్మెంట్స్ ఇన్ డేటా సైన్స్ టెక్నిక్స్" అనే అంశంపై రెండురోజుల అంతర్జాతీయ సదస్సు శనివారం ముగిసింది. ఈ అంతర్జాతీయ ముగింపు సదస్సుకు ఆచార్య మైఖేల్ గాలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుతం ఎంతో ప్రాధాన్యత కల్గిన కోర్సు డేటా సైన్స్ అని, అన్ని సంస్థల్లో అందుబాటులో ఉంటూ విస్తృత ఉద్యోగ అవకాశాలు ఇస్తున్న కోర్సు అని పేర్కొన్నారు. డైటా సైన్స్ అవశ్యకత, అవకాశాలు, బిగ్ డేటా విశ్లేషణ, ఈ కోర్సుల్లో వస్తున్న మార్పులు వివరించారు. విదేశాల్లో సాంఖ్యక శాస్త్ర విస్తృతి, డేటాసైన్స్ రంగంలో వస్తున్న మార్పులు, పురోగతిని వివరించారు. 'టెన్సార్ ఆఫ్ డేటా అనాలసిస్' అనే అంశంపై ప్రసంగించారు. విద్యార్థులు, పరిశోధకులు ఇటువంటి అంతర్జాతీయ సదస్సులలో పాల్గొని ఫలవంతమైన పరిశోధన ఫలితాలను సమాజానికి అందించాలని సూచించారు. సదస్సు కార్యనిర్వహక డైరెక్టర్ ఆచార్య బి. సరోజమ్మ మాట్లాడుతూ డేటా సైన్స్ ఉపయోగాల గురించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విభిన్న రంగాలకు చెందిన పరిశోధకులు తమ పరిశోధన పత్రాల ద్వారా ఫలవంతమైన పరిశోధనలను సమర్పించడం జరిగిందన్నారు. ఈ సదస్సుకు వివిధ ప్రాంతాలకు చెందిన అధ్యాపకులు, పరిశోధకులు తమ పరిశోధన పత్రాలు పంపారన్నారు. రెండు రోజుల పాటు డేటా సైన్స్ టెక్నిక్స్ అనే అంశంపై ఫలవంతమైన చర్చ చర్చలు నిర్వహించడం జరిగిందన్నారు. సాంఖ్యక శాస్త్ర పితామహుడు ప్రొఫెసర్ ఆర్ఏ ఫిషర్ 134వ జయంతి సందర్భంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విశ్రాంత ప్రొఫెసర్ దత్తాత్రేయరావు, ఎస్వీయూ విశ్రాంత ప్రొఫెసర్ పి.బాలసిద్దముని, పాండిచ్చేరి యూనివర్సిటీ మ్యాథమేటికల్ సైన్స్ డీన్ పి.తిరుపతిరావు, అధ్యాపకులు ఆచార్య ఎస్. వెంకటరమణారెడ్డి, డాక్టర్ కే.మురళీ, పి.రామకృష్ణారెడ్డి, ఎం.నరేష్, నాగ విహారి, వెంకటేశ్వర్లు, విష్ణు ప్రియ, పరిశోధకులు, అకడమీక్ కన్సల్టెంట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



# శ్రీకాళహస్తి అభివృద్ధి వైఎస్సార్ పార్టీతోనే

## - శాసనసభ్యులు బియ్యపు మధు సూదన్ రెడ్డి, తిరుపతి ఎంపీ ఎం గురుమూర్తి, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** గడపగడపకు మన వైయస్సార్ పార్టీ ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం, మేర్లపాక గ్రామంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూధన్ రెడ్డి, తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దెల గురుమూర్తికి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యంకి భారీ గజమాలతో బ్రహ్మరథం ఆ ప్రాంత ప్రజలు బ్రహ్మరథం పలికారు. రానున్న ఎన్నికల్లో జగనన్నకు తోడుగా ఉంటామనిహామీ ఇవ్వడం జరిగింది. మేర్లపాక గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు చింత బత్తయ్య, చింత దివాకర్, అక్కుపల్లి పూర్ణచంద్ర, బిల్లు భాస్కరయ్య వారి అనుచరులు ఎమ్మెల్యే ఎంపి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా జగనన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అలాగే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని అలాగే అర్హత ఉండి పథకాలు అందని లబ్ధిదారులకు వెంటనే ఆ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. తమ గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీకి సర్పంచ్ గంగాధరం, భరత్‌రెడ్డి ఎంపీటీసీ, హరినాథ్ రెడ్డి, వెంకట రమణ యాదవ్, సివి రమణ, ఎల్లయ్య, గున్నయ్య, బాలాజీ, చంద్రశేఖర్, శంకర్, గణేష్, నితీష్ తదితరులు భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గున్నేరి కిషోర్ రెడ్డి,కునాటి రమణయ్య యాదవ్, బతిశెట్టి, శ్రీనివాస్ యాదవ్,జనార్దన్ రెడ్డి, జనార్దన్ యాదవ్, నాగార్జున రెడ్డి ,పెంచాలయ్య, మునిరత్నం రెడ్డి, రమేష్, తోకల రవిచంద్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు,శేఖర్ రెడ్డి, శేఖర్ రాజు, కుమార్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి, రవి,మస్తాన్, ఈశ్వర్, గోపి రాయల్, శివయ్య సర్పంచ్, కిరణ్ నాయుడు, మునిరత్నం రెడ్డి, ముని కృష్ణారెడ్డి, దాము రెడ్డి, చెంచయ్య యాదవ్, చంగల్ రాయలు సర్పంచ్, చంద్రశేఖర్ పరమాలపల్లి, మునిరామరెడ్డి సర్పంచ్, రాజేశ్వరమ్మ సర్పంచ్, సురేఖ మహిళా అధ్యక్షురాలు, రాజశేఖర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్ వెంకటేష్ యాదవ్, సుబ్రహ్మణ్యం, రవి యాదవ్, కరిముల్లా సర్పంచ్,లోకనాథం రెడ్డి,భాస్కర్ రెడ్డి,కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ బకాయిలు చెల్లించాలి

## జేఏసీ జిల్లా అధ్యక్షులు రాఘవులు

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** పెండింగ్ బకాయిలు చెల్లించాలంటూ ఆందోళన చేస్తున్న ఏపీ జేఏసీ శనివారం స్థానిక ఎన్జీవో కార్యాలయం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు వివిధ సంఘాల నాయకులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం ఎదుట జేఏసీ జిల్లా అధ్యక్షులు రాఘవులు అధ్వర్యంలో ధర్నా నిర్వహించి ప్రభుత్వ తీరు నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏపీ జేఏసీ జిల్లా అధ్యక్షులు కెవి రాఘవులు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల పెండింగ్ బకాయాలను వెంటనే చెల్లించాలన్నారు, సిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్ చేస్తున్న అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పెద్ద సంఘాలు పాల్గొన్నారు.



తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న జేఏసీ నాయకులు, ఉద్యోగులు

# మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు చెప్పినవన్నీ అసత్యాలే

## ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి



**శాంతిపురం మేజర్ న్యూస్...** అబద్ధాలకు, అక్రమాకు ఆధ్యుడిగా నిలిచిన మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు 16.2.2024 న ఓ ఎత్రికా ప్రకటన విడుదల చేసినట్టు కొన్ని పత్రికల్లో చూశాను అని ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి అన్నారు. పూర్తి అవాస్తవాలతో, అసత్యాలతో ఆయన పేర్కొన్న అంశాల్లో ని వాస్తవాలను తమ ద్వారా ప్రజలకు తెలియజేయాలని అనుకొంటున్నాను అని తెలిపారు. వివరాలు తెలుపుతూ రైతులకు రైతు భరోసా ద్వారా ఐదేళ్లలో రూ. 50 వేలు ఇస్తామని చెప్పిన సిఎం మడమ తిప్పారని శ్రీనివాసులు పేర్కొన్నారు. కానీ సీఎం జగన్మోహన్రెడ్డి చెప్పిన ప్రకారం రైతు భరోసా ద్వారా అర్హులైన రైతులకు ఏటా రూ 13,500 చొప్పున వారి వారి బ్యాంకు ఖాతాల్లో జమా చేస్తేన్నారు. 2014 ఎన్నికలకు ముందు రైతుల, డ్వాక్రా మహిళల రుణాలను పూర్తిగా మాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏమి చేశారో శ్రీనివాసులు మరచినా జనం మరువలేదు అన్నారు.అమ్మ ఒడి పథకం ద్వారా నగదును విద్యార్థులకు ఇస్తామని చెప్పి, తర్వాత తల్లుల ఖాతాలో వేశారని శ్రీనివాసులు చెప్పారు. కానీ వైఎస్ఆర్సిపి 2019 ఎన్నికల మాన్యు పెస్టోలో స్పష్టంగా తల్లుల ఖాతాల్లోకి వేస్తామనే చెప్పారు. ఆ మేరకు తల్లుల ఖాతాల్లోనే ఏటా నగదు జమా చేస్తున్నారు. ప్రైవేటు పాఠశాలలతో చేతులు కలిపి, ప్రభుత్వ విద్యారంగాన్ని శిధిలావస్థకు చేర్చిన టిడిపి నాయకులు ఇప్పుడు ధృతరాష్ట్ర ప్రేమను చూపుతున్నారు. నాడు-నేడు, జగనన్న గోరుముద్ద, విద్యా కానుక, ట్యాబ్లు వంటి పథకాలతో నేరు ప్రభుత్వ స్కూళ్లు కార్పోరేటు స్థాయి సదుపాయాలతో విద్యను అందిస్తున్నాయి.అధికారంలో ఉండగా ఏ విద్యార్థి తల్లికి రూ 10 కూడా ఇవ్వని టిడిపి ఇప్పుడు మాత్రం బురద చల్లే ప్రయత్నం చేస్తోంది. అమ్మ ఒడి నాన్న బుడ్డీ అని హేళన చేయటం ద్వారా ప్రజలంతా తాగుబోతులుగా చిత్రీకరించి, చులకన చేసున్నారు. పేద బిడ్డలకు ఇంగ్లీషు మీడియం చదువులు అందకుండా చేయాలని మీ పార్టీ చేసిన కుట్రలను దాచి, ఇప్పుడు నీతులు చెప్పడం సబబేనా శ్రీనివాసులు ?.సామాజిక బధ్రతా పెన్షన్లను ఏటేటా పెంచుతూ రూ 3 వేల వరకూ పెంచుతామని మ్యానిపెస్టోలో చెప్పిన ప్రకారమే రూ 2 వేల నుంచి రూ.3వేలకు పింఛన్ల పెంపు జరిగింది. శ్రీనివాసులుకు కావాలంటే మా మ్యానిపెస్టో ఆన్ లైనులో అందుబాటులో ఉంది. చదువుకోవచ్చు. టిడిపి వారి లాగా (2019లో) అధికారంలోకి రాగానే మా మ్యానిపెస్టోను వెబ్ సైట్ నుండి మాయం చేయలేదని సవినయంగా మనవి చేస్తున్నాను.ఎక్కడో వాళ్ల అల్లుడు దోచేశాడు వీళ్ల కొడుకు దోచేశాడని అబద్దాలను పదే పదే చెబుతున్న శ్రీనివాసులు తనకుటుంబం చేసిన దోపిడీని కాదనగలరా ? 121 పెద్దూరు వద్ద తన బావమరిది దాదాపు వంద ఎకరాల ప్రభుత్వ భూమిని, పేదల భూమిని అప్పనంగా దోచుకుని ఎస్టేట్ ఏర్పాటు చేసుకోవటం నిజం కాదా ? దీనిపై రెవెన్యూ అధికారులు దీనిపై చర్యలు తీసుకుంటే కోర్డుకు వెళ్లి కాలయాపన చేస్తున్నది నిజం కాదా ? టిడిపి హయాంలో శాంతిపురం- బెల్లకోగిల రోడ్డు విస్తరణకు అవసరమైన ఇసుక పూర్తిగా తమ వద్దే కొనాలని కాంట్రాక్టర్లను బెదిరించి, తాము చెప్పిన ధర ఇచ్చేలా తన తమ్ముడి పేరుతో శ్రీనివాసులు చేసిన పెత్తనం నిజం కాదా అన్నారు.సీఎం జగన్మోహన్రెడ్డి మడమ తిప్పారని విమర్శిస్తున్న శ్రీనివాసులు 2014 నాటి టిడిపి మ్యానిపెస్టోను మరచినట్టు ఉన్నారు. ఆయన కావాలంటే మేమే ఒక ప్రతిని అందిస్తాం. అందులోని 52 పేజీల్లో ఇచ్చిన హామీలలో ఎన్ని, 2019లో వైఎస్ఆర్సిపి ఇచ్చిన హామీలలో ఎన్ని అమలయ్యాయో శ్రీనివాసులు స్వయంగా చెక్ చేసుకోవచ్చు. టిడిపి నాటి హామీలను 100 శాతం నీరుగార్చితే ఇప్పుడు 99 శాతం హామీల అమలు పూర్తి అయ్యిందని సగర్వంగా చెప్పగలం, ఎవరికైన, ఎక్కడైనా దీనిని నిరూపించగలమని వినయంగా తెలియజేస్తున్నటు తెలిపారు.

# స్విమ్స్ బాయ్స్ హాస్టల్ లో పోలీసుల ఆకస్మిక తనిఖీలు.

## మత్తు పదార్థాలతో పాటు నిరోద్ ప్యాకెట్లు లభ్యం




**తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్ :** సిమ్స్ హాస్టల్లో శనివారం పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రెండు రోజుల క్రితం శ్రీ వెంకటేశ్వర మెడికల్ కళాశాల బాయ్స్ హాస్టల్లో ర్యాగింగ్ పేరుతో విద్యార్థుల మధ్య గొడవ జరిగింది.ఓ యువతి విషయంలో మరోసారి విద్యార్థులు మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ సంఘటనపైమెడికల్ కళాశాల అధికారులు విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. అయినా కానీ విద్యార్థుల తీరు మారలేదు..గతంలో కూడా ఇదే విద్యార్థులు ఘర్షణలకు పాల్పడడంతో ఓ విద్యార్థి ఆత్మహత్య జరిగిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో వరుసగా జరుగుతున్న సంఘటనలపై కొంతమంది విద్యార్థులు మెడికల్ కళాశాల అధికారులు వెస్ట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులపై స్పందించిన వెస్ట్ పోలీసులు హాస్టల్కు చేరుకొని ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పోలీసుల తనిఖీల్లో నమ్మశక్యంగానీ మత్తు పదార్థాలు నిరోద్ ప్యాకెట్లు ఉండడంతో పోలీసులు ఆశ్చర్యపోయారు. సిమ్స్ లో చదువుకునే విద్యార్థులు ఇలా చేయడం ఏమిటని పలువురు విద్యార్థులు కళాశాల అధికా రులు అనుకోవడం విశేషం. దీనిపై పోలీసులు నుంచి పూర్తి వివరాలు అందాల్సి ఉంది

# డేటా సైన్స్‌లో స్టోకాస్టిక్ మోడల్స్ అనే అంశంపై అంతర్జాతీయ వర్క్ షాప్

**తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్** : స్టాటిస్టిక్స్ విభాగం, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి, ఇండియన్ సొసైటీ ఫర్ ప్రాబబిలిటీ అండ్ స్టాటిస్టిక్స్ స్టాటిస్టిక్స్ పూర్వ విద్యార్థులు కలిసి 15 నుంచి 20 వరకు ఫిబ్రవరి 2024 మధ్య "డేటా సైన్స్‌లో స్టోకాస్టిక్ మోడల్స్ " అనే అంశంపై అంతర్జాతీయ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఫిబ్రవరి 18 19, 2024 న "గణాంకాలు డేటా సైన్స్‌లో ఇటీవలి పురోగతి"పై జాతీయ సమావేశం కూడా నిర్వహించబోతున్నారు.ఇంటర్నేషనల్ వర్క్‌షాప్ యొక్క పరిధిని హైలైట్ చేస్తూ డాక్టర్ ఎం శివ పార్వతి, హెడ్ (%ఆ/ఎ%) ఆర్గనైజింగ్ సెక్రటరీ స్వాగత ప్రసంగం చేశారు. ఐ ఎస్ పి ఎస్ గౌరవాధ్యక్షుడు, ప్రొ. పి రాజశేఖర రెడ్డి డేటా సైన్స్ సెంటర్ మరియు దాని కార్యకలాపాల ఆవశ్యకతను తెలియజేసారు. డేటా సైన్స్ సెంటర్ అనేక వర్ధమాన సాంఖ్య విద్యార్థులకు నాలెడ్జ్ హబ్‌గా ఉంటుందని మరియు అనువర్తిత పరిశోధకులకు కన్సల్టెన్సీ సెంటర్‌గా పనిచేస్తుందని కూడా ఆయన తెలిపారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం రిజిస్టర్‌ప్రొ.ఎన్.రజని, ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి, ఫైనాన్స్, సప్లై చైన్ మేనేజ్‌మెంట్, ఎపిడెమియాలజీ మరియు మరెన్నో రంగాలలోని వివిధ అప్లికేషన్‌లను ఉద్దేశించి డేటా సైన్స్‌లో స్టోకాస్టిక్ మోడల్స్ కీలక పాత్రను నొక్కిచెప్పారు.తిరుపతిలోని ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్.సత్యనారాణ ప్రారంభోపన్యాసం చేస్తూ, మెషిన్ లెర్నింగ్‌లో ఎదురయ్యే సవాళ్లతో కూడిన సమస్యలను పరిష్కరించగల, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో తమ నైపుణ్యాన్ని విస్తరించగల సుశిక్షితులైన సాంఖ్య నిపుణుల బృందం ఆవశ్యకతను నొక్కి చెప్పారు. డేటా సైంటిస్ట్‌లు మరియు వ్యవస్థాపకులుగా మారడానికి గల అవకాశాలను అన్వేషించడానికి అతను యువతరాన్ని ప్రేరేపించాడు.స్టాటిస్టిక్స్ మరియు అనుబంధ రంగాలలో విశేషమైన విజయాలు సాధించిన యూఎస్‌ఏలోని కాలిఫోర్నియాకు చెందిన ప్రముఖ సాంఖ్యాఖుడు ప్రొఫెసర్. బారీ సి ఆర్నాల్డ్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరయ్యారు. స్టాటిస్టిక్స్‌లో ట్రెండ్‌లో ఉన్న అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఐ ఎస్ పి ఎస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ ఎస్సీ.మాలిక్ ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు మరియు సంఖ్య యొక్క వివిధ నమూనాలు మరియు వైద్య రంగంలో దాని అప్లికేషన్లు మరియు ప్రయోగాల రూపకల్పన యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ రకమైన కార్యక్రమాలు విద్యార్థులను కచ్చితంగా చైతన్యవంతం చేస్తాయని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రఖ్యాత సాంఖ్య నిపుణుల గురించి తెలుసుకోవడంలో వారికి సహాయపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈరోజు జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథి అయిన డాక్టర్ జి పి, సెక్రటరీ మరియు చీఫ్ స్టాటిస్టిషియన్ ఆఫ్ ఇండియా, సాంఖ్య మరియు ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, తిరుపతిలోని ఐ ఎస్ పి ఎస్ డేటా సైన్స్ సెంటర్‌ను ప్రారంభించారు. అతను సాంఖ్యుడిగా తన అనుభవాలను పంచుకున్నారు మరియు బ్యాంకింగ్ రంగం, డేటా సైన్స్, న్యూరల్ నెట్‌వర్క్‌లలో దాని అప్లికేషన్‌లను కూడా ఇచ్చాడు మరియు సంభావ్యత మరియు స్టోకాస్టిక్ మోడల్స్ కూడా వివరించారు. అతను స్టాటిస్టిక్స్, డేటా సైన్స్ మధ్య ఇంటర్‌ఫేస్‌ను కూడా స్పష్టంగా వివరించారు.ఐ ఎస్ పి ఎస్ ప్రఖ్యాత సాంఖ్య నిపుణులు ప్రొఫెసర్.జె.సేతురామన్, ఫ్లోరిడా, యు.ఎస్ ఏ.సి.ఆర్, రావు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుతో సత్కరించింది, ప్రొఫెసర్ ఎన్ కృష్ణ ఐఐటీ, తిరుపతి ఫెలో ఆఫ్ ఐ ఎస్ పి ఎస్ ప్రొఫెసర్ టీవీ .రామనాథన్, పూణే విశ్వవిద్యాలయం విశిష్ట స్టాటిస్టిక్ అవార్డులతో సత్కరించింది.

### మాకు కేటాయించిన

# స్థలాలు ఇప్పించండి

## ఆటోనగర్ వెల్డింగ్ షాపుల స్థలాలపై స్టేటస్ కో




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**గత ప్రభుత్వంలో వెల్డింగ్ షాపులకు కేటాయించిన స్థలాలను అక్రమంగా నిర్మాణాలు చేపట్టేందుకు తుడా అధికారులు ప్రయత్నిస్తున్నారని, దీనిపై వెంకటేశ్వర ఫ్యాబ్రికేటర్స్ అసోసియేషన్ హైకోర్టును ఆశ్రయించగా దానిపై స్టేటస్ కో ఇచ్చిందని శ్రీవెంకటేశ్వర పబ్లికేటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మహేష్ తెలిపారు. శనివారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ అంబురు సింధుజతో కలిసి ఆయన మాట్లాడారు. వెల్డింగ్ షాపులే జీవనాధారంగా బతుకులు వెలదీస్తున్న తమకు వెల్డింగ్ షాపులు నిర్వహణ కోసం స్థలాలు ఇప్పించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. తిరుపతి నగరంలో ట్రాఫిక్ఇబ్బందుల నేపథ్యంలో షాపులు మార్పు చేయాలని కార్పొరేషన్ అధికారులు గతంలో చెప్పారన్నారు. ఆ మేరకు తమకు ఆటోనగర్లో వెల్డింగ్ షాపులకు అవసరమైన స్థలాన్ని కేటాయించారని తెలిపారు. సర్వే నంబర్ 74/7, 95/2 లో తమకు స్థలాలు కేటాయించిన వాటిని అప్పగించడంలో నిర్లక్ష్యం చేశారన్నారు. ఇప్పటికీ షాపులు కేటాయించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెల్డింగ్ షాపులకు కేటాయించిన స్థలాలను అధికారులు ఇష్టానుసారంగా మారుస్తూ గత 26 సంవత్సరాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. ప్రభుత్వ అధికారులు వెంటనే గతంలో ప్రభుత్వం నిర్దేశించిన ప్లాట్లు కేటాయించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అయితే తమకు కేటాయించిన షాపుల్లో తుడా అధికారులు అక్రమంగా నిర్మాణాలు చేపట్టడంతో హైకోర్టును ఆశ్రయించామని, న్యాయస్థానం తమకు స్టేటస్కు ఇచ్చిందని అసోసియేషన్ నాయకులు తెలిపారు.గతం వారం రోజులుగా తాము నిరసనలు చేపడుతున్న అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని మండిపడ్డారు. ప్రభుత్వ అధికారులు వెంటనే గతంలో ప్రభుత్వం నిర్దేశించిన ప్లాట్లు కేటాయించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు కుమార్, గోవింద్, హబీబ్, జయరాం, గోపాల్, శ్రీహరి రెడ్డి, కే చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# సిపిఎస్ అసోసియేషన్ అధ్యక్షులుగా చీర్ల కిరణ్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**ఆంధ్రప్రదేశ్ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్య క్షులుగా చీర్ల కిరణ్ ఎన్నికయ్యారు.ఈ మేరకు శనివారం విజయవాడలో 26 జిల్లాల ఎంప్లా ఝస్ అసోసియేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశం గౌరవాధ్యక్షులు రామాంజ నేయు లు అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎంపిక చే శారు. ఆంధ్రప్రదేశ్ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసి యేషన్ అధ్యక్షులుగా తిరుపతికి చెందిన చీర్ల కిరణ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్య క్షులు నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.

# ఎస్ఆర్ పురం నూతన ఎంపీడీవోగా మోహన మురళి



**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** ఎస్ఆర్ పురం మండలానికి నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా జె.మోహన మురళి శనివారం పదవి భాధ్యతలు చేపట్టడం జరిగింది. శాసన సభ మరియు పార్లమెంట్ ఎన్నికల వలన ఇదివరకు %పీూఐూ% గా యన్.కృష్ణయ్య విధులు నిర్వహిస్తున్నారు ఈయన స్థానంలో నూతనంగా వచ్చిన ఎంపీడీవో భాధ్యతలు తీసుకోవడం జరిగింది.